GOOD SHINING! TEL. STARLO BEST QUALITY!! ESTD. 1923 CHEAPRATES!!!
INDIAN STARLO DIAMONDS REGD.
SIZE
½, 3/4, 7/8, 1 100 Rs. 25
2½, 3, 4, 5 " " 17
6, 7, 8, 9 & 10 " " 15
11 To 20 " " 14
APPLY To S. T. SUBRAMANIA CHETTIAR JEWELLER TRICHINOPOLY
ORDER WILL BE SENT ACCORDING To MARKET FLUCTUATIONS

Reg No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 5-4-1945 No, 4

పాకిస్తాన్ విషయమై సర్వపక్షకమిటీ నిర్ణయం

ఉపసంఘం సిఫార్సు వివరం

ఆర్థికంగా స్వయం సమృద్ధం కాగలదని సర్ మోడీ, డా॥ మత్తయా అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిలు 3: సర్వపక్ష కమిటీ వారు 'భారత దేశాన్ని రెండుగా విభజించడం అయోక్తమని నిర్ణయించారు. శాసనసభలలో హిందువులకు మహమ్మదీయులకు సమాన ప్రాతినిధ్యం ఉండాలని నిర్ణయించారు.

సర్ హోమీ మోడీగారును డా॥ జాన్ మత్తైగారును పాకిస్తాన్ కమిటీలోని ముఖ్యమైన మెంబర్లుగా పనిచేసి పాకిస్తానే ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యములు విమర్శించుచూ తమ అభిప్రాయములను యీ క్రిందిరీతిగా లోకీకరించి నివేదించారు.

పాకిస్తాను ప్రత్యేకంగా ఏర్పడినట్లయితే, యుద్ధానికి పూర్వం ఏ ప్రమాణంలో ప్రజాపరిపాలనార్థం ప్రభుత్వవ్యయం జరుగుచుండెనో ఏ ప్రమాణంలో ప్రభుత్వాదాయం లభించుచుండెనో ఆ లెక్క ప్రమాణంలోనే పాకిస్తాను ప్రభుత్వపు బడ్జెటు ఉండగలదు.

ఆ ప్రమాణంలో ప్రజాపరిపాలన సమర్థముగా సాగుచుండ గలదు. పాకిస్తానులోని ప్రజలకు కావలసిన జీవిత సౌకర్యాను భవములు లభించుచుండ గలవు.

కాని, పాకిస్తాను ఉత్తరోత్తర ఆర్థికముగా ఎక్కువ వృద్ధిలోనికి రావాలంటే హిందూస్తాన్‌తో యథేచ్ఛగా పరస్పర వ్యాపారం చేస్తూ వృద్ధిలోకి రావలసి ఉంటుంది. అదిన్నిగాక, పాకిస్తాను తనకు తాను సర్వస్వతంత్రమైన రాజ్యముగా సాంతమైన్యంతో స్వయం రక్షణా సామర్థ్యం గలదై యుండుటకు తగిన ఆర్థికశాలి పాకిస్తానుకు లేవు అంతటి ద్రవ్యాధారంగాని, అయుధాల నిర్మాణానికి కావలసిన యాంత్రికతతోనూ, సంపత్తిగాని పాకిస్తానుకు లేదు.

భారత దేశంలో అపారమైన ఖనిజ సంపద, పంటల సమృద్ధి ఉంది. ఈ వస్తు సంపద పాకిస్తానులోకాంతయున్నూ హిందూస్తానులో కాంతయున్నూ చేరియుంటుంది. ఈ ఉభయ రాజ్యాలు యీవస్తు సంపదను నిరభ్యంతరంగా సప్లయిచేసుకుంటూ పరస్పర రవాణా వ్యాపారం చేసుకుంటూ ఉండాలి అట్టి సమష్టి ఆర్థిక సంబంధం లేకపోతే, పాకిస్తాను ఆర్థికంగా అభివృద్ధిలోనికి రాదు. దేశరక్షణార్థమైన సైనిక వ్యవహారాలలో కూడా రెండున్నూ సమష్టిగా వ్యవహరించాలి. సమష్టి ఆర్థిక, సైనిక వ్యవహార సమాశ్రయము లేనిచో పాకిస్తానున్నూ హిందూస్తానున్నూ నష్టపడగలవు. యీ రెండిటిలో పాకిస్తానే ఎక్కువ నష్టపడగలదు. అంతేగాక అట్టి సమష్టి ఆర్థిక సైనిక సమాశ్రయంలేనిచో పాకిస్తాను అనేది స్వతంత్రరాజ్యంగా నిలవజేరదు. అట్టిది ఏర్పడి స్థిరంగా ఉండడం అసంభవం.

అదిన్నిగాక పాకిస్తానులో మహమ్మదీయ జనసంఖ్యా ప్రాబల్యంగల పంజాబు రాష్ట్రి ప్రాంతమున్నూ బెంగాలురాష్ట్రి ప్రాంతమున్నూ అయి యున్నవి. ఈ రెండు ఖండములకూ మధ్య 700 మైళ్ళ దూరం ఉంది. ఇంత దూరం విస్తరించిన రెండుభాగాలు ఒక్క పాకిస్తాను రాజ్యాంగ సన్నిహిత సాహచర్యంతో వ్యవహరింపజాలవు. ఈ రెంటిని కలిపెడి అనుబంధమైన ఖండ్రిక ఏమిన్నీ లేదు.

కాబట్టి హిందూస్థానున్నూ పాకిస్థానున్నూ వ్యాపార ఆర్థిక విషయములలోను భారతదేశ రక్షణార్థమైన సైనిక వ్యవహారములలోను కలిసి మెలిసి వ్యవహరించుటకు తగిన బందోబస్తులు ముందుగా ఏర్పడిననే తప్ప భారతదేశాన్ని రెండు రాజ్యాలుగా విభజించడం చాలా అనర్థదాయకమే యగును.

మానవతి ఆత్మహత్య

కట్టుకొనేందుకు బట్ట దొరకనందున

మెహర్పూర్, (నాడియా) ఏప్రిల్ 2:

ఆమె ముస్లిం వనిత. కట్టుకోవడానికి బట్టలేక బహు బాధపడుతోంది. ఉన్న బట్టలన్నీ చీలికలు పేలికలై కొరగానందా పోయాయి. ఒక్కబట్ట తెచ్చి పెట్టమని భర్తను పదే పదే ప్రాధేయపడింది. అతను మటుకేం చేస్తాడు. కాళ్ల బలపాలు కట్టిపోయేటట్టు ఎక్కే గుమ్మం, దిగే గుమ్మంగా, ఊళ్లోని కొట్లన్నిటికీ వెళ్లి కాళ్లు గడ్డం పుచ్చుకొని బ్రతిమాలాడు. ఉహూ. ఒక్కగజం పాచ అయినా దొరకలేదు. మొహం వేలాడువేసొకొని ఇంటికి వచ్చాడు.

మానవతి ఇల్లాలు, భర్త అసహాయతను గుర్తించింది. ఇక తనకు ఆత్మహత్యే శరణ్యం అనుకొంది. అంత పనిచేసింది. పాపం!

ఈ ఘటన ఈ ఏప్రిల్ 1 వతేదీన మెహర్పూర్ సబ్ డివిజన్‌లోని పాంచ్‌దారా అనే గ్రామంలో జరిగింది.

ప్రపంచభద్రతా సంఘంలో భారతదేశానికి స్థానం ఉంది

సర్ వి. టి. కృష్ణమాచారి నమ్మకం

లండన్, ఏప్రిల్ 3: భారతదేశం ఈ యుద్ధంలో చేసిన సేవలను బట్టీ, ప్రపంచంలో ఆ దేశానికిగల ప్రాధాన్యాన్ని బట్టీ ప్రపంచ భద్రతా సంఘంలో ఆ దేశస్థులకు స్థానం లభించితీరుతుందని తన నమ్మకమైనట్లు శాన్ ఫ్రాన్సిస్కో సభకు భారత సంస్థానాల ప్రతినిధిగా వెడుతున్న సర్ వి. టి. కృష్ణమాచారి ఇవ్వాళ ఇక్కడ రాయిటర్ రాజకీయ విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు.

సర్ వి. టి, భారతీయ ప్రతినిధివర్గ ప్రధాన సలహాదారుడైన కె. పి. ఎస్. మీనన్, ఇతర ఉద్యోగబృందమూ ఇవ్వాళ లండన్ వచ్చారు.

సామ్రాజ్యప్రతినిధుల సభ రేపుఇక్కడ జరుగుతుంది. సర్ వి. టి. ఈ సభకు హాజరౌతాడు. సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ కూడా లండన్‌వచ్చాడు. ఇక రావలసింది ఒక్క సర్ రామస్వామి మొదలియారే. ఆయనా రేపోమాపో వస్తాడు.

సామ్రాజ్య ప్రతినిధులు ఘనానా దృక్పథంతో ఉండాలన్న కేమీలేదనీ, భారత సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించడం తన కెంతో గర్వకారణంగా ఉందనీ సర్ వి. టి. అన్నాడు.

భారత సంస్థానాలు యుద్ధానికి ఎంతో తోడ్పడుతున్నాయనీ, ఎంతోసొమ్మును అప్పుపెట్టాయనీ అన్నాడాయన.

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి భారతదేశం తరఫున వెడుతున్నవారు వైస్రాయ్ కార్యవర్గ సభ్యులనీ, భారతీయులకు ప్రాతినిధ్యం వహించడానికి వారికి నైతికంగా హక్కులేదనీ, వారు భారతదేశంలోని బ్రిటిషుప్రభుత్వ దృక్పథాన్నిమాత్రమే వెల్లడించగలరనీ విన్నిపెగ్‌లో పండిత హృదయనాథకుంజ్రూ వెలిపుచ్చిన ఉద్దేశమీద అభిప్రాయం అడగ్గా తాను వైస్రాయి కార్యవర్గ సభ్యుడుకాదనీ, ఐనా రాజకీయవాదవివాదాలలో దిగడం తనకిష్టంలేదనీ అన్నాడు సర్ వి. టి.

శాన్‌ఫ్రాన్సిస్కోకు భారతదేశాన్ని ఏహోదాలో ఆహ్వానించారో ఇది వరకే వెల్లడైందనీ, ఈ యుద్ధానికి భారతదేశం 20 లక్షల మంది స్వచ్ఛందసైనికులను సమకూర్చిందనీ, ఇది ప్రపంచ చరిత్రలో అపూర్వ విషయమనీ, భారతి పరిశ్రమలు యుద్ధానికి చాలా అవసరా అయాయనీ, భారతదేశం మిత్రరాజ్యాలతో సంబంధం కలిగి ఉండడంవల్లా, బ్రిటిషు సామ్రాజ్యంలోచేరి ఉండడంవల్లా ఈ ఆహ్వానం వచ్చిందనీ కూడా అతడన్నాడు.

జనరల్ స్మట్స్ ఆగమనం

సామ్రాజ్య ప్రతినిధులసభకు హాజరయేందుకుగాను జనరల్ స్మట్స్ ఇవ్వాళ ఇక్కడకు వచ్చాడు. ఈ యుద్ధకాలంలో ఇతడు ఇక్కడికిరావడం ఇది నాలుగోసారి. ఈయనతో దక్షిణాఫ్రికా విదేశవ్యవహారాల మంత్రి ఫార్సిత్ కూడా వచ్చాడు.

ఈజిప్టు విదేశాంగమంత్రి అభిప్రాయం

కైరో, ఏప్రిల్ 3: శాన్‌ఫ్రాన్సిస్కోకు ప్రతినిధిగా వెడుతున్న ఈజిప్టు విదేశాంగ మంత్రి అబ్దుల్ హమీద్ బదావీ పాషా శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం విషయమై ఇట్లా అన్నాడు: ఇది వరకు నానాజాతి సమితి సందర్భంలో సంభవించిన లోపాలు పోగొట్టడం అవసరం ఐనప్పటికీ, శాంతిని కాపాడడానికి పెద్దరాజ్యాలు బాధ్యత వహించడంవల్ల సౌకర్యంగా ఉన్నప్పటికీ, కొత్తవ్యవస్థలో పెద్దరాజ్యాలకూ చిన్నరాజ్యాలకూ మధ్య 'పడికట్టు' ఒకటి ఉండడం అవసరం. ఈ విషయమై డంబర్టన్ ఓక్స్ ప్రతిపాదనలలో ఏమీ సూచనలేదు. అంతర్జాతీయ సమావేశం ఏదన్నా ఒకటి ఈజిప్టులో జరిపితే బాగుంటుంది. దానికి మేము స్వాగతం ఇస్తాం.

సోవియట్ కోరికకు అమెరికా ఆమోదం

'వోటింగ్' విషయంలో రూజ్‌వెల్ట్ నిర్ణయం

వాషింగ్‌టన్, ఏప్రిల్ 3: ప్రపంచ భద్రతా సంఘంలో అమెరికాకు మూడు వోట్లు కావాలని శాన్ ఫ్రాన్‌సిస్కో సభలో కోరమని అధ్యక్షులు రూజ్‌వెల్ట్ నిర్ణయించుకొనినట్లు ప్రభుత్వ కార్యదర్శి ఎడ్వర్డు స్టెట్టినియస్ నేడు పత్రికా విలేఖరులకు తెలియచేసినాడు. అయినా యుక్రేన్‌కూ, వైట్ రష్యాతోకూడా ప్రత్యేకస్థానాలు కావాలన్న రష్యాకోరికను అమెరికా బలపరుస్తుందని కూడా స్టెట్టినియస్ తెలియజేసినాడు. క్రిందటి శనివారంనాడు అమెరికా ప్రభుత్వ కార్యాలయ ప్రకటనకు నేటి స్టెట్టినియస్ ప్రకటన పూర్తిగా వ్యతిరేకంగా ఉంది. ఆ ప్రకటనలో అమెరికాకూ భద్రతసంఘంలో మూడు వోట్లు కావాలన్న కోరికకు బ్రిటన్, రష్యాలు మన్నించినటు తెలుపబడింది.

వైట్‌రష్యాకూ, యుక్రేన్‌కూ ప్రత్యేక స్థానాలు ఉండాలా అన్న విషయాన్ని శాన్‌ఫ్రాన్‌సిస్కోసభ నిర్ణయించాలని స్టెట్టినియస్ తెలిపినాడని రాయిటర్ వార్త.

"యుక్రేన్ వైట్ రష్యా ప్రజల నిరుపమానసాహసం అప్రతిహతమగు పోరాటం గుర్తించి అమెరికా ప్రతినిధులు, వాటికి అసెంబ్లీలో ప్రత్యేకస్థానం ఇవ్వడానికి అంగీకరించినారు. అందు విషయమై సాన్‌ఫ్రాన్సిస్కో సభలో రష్యా ప్రతిపాదనను బలపరచడానికి అమెరికా ప్రతినిధులు అంగీకరించినారు కూడా. కాని సాన్‌ఫ్రాన్సిస్కోలో ఈ రెండు రాజ్యాలూ పాల్గొనే విషయం యాల్టాలో యేవిధంగానూ నిర్ధారణ కాలేదు." అని అమెరికా కార్యదర్శి స్పష్టంచేసినాడు.

జర్మనీ సంధిబేరం?

స్టాక్‌హోం, ఏప్రిల్ 3: జర్మన్ విదేశ కార్యాలయ వాణిజ్యశాఖాధ్యక్షుడు షూర్‌రీ గత వారం ప్రారంభంనుంచీ స్టాక్‌హోంలోనే వుంటున్నాడు. యుద్ధవిరామషరతుల విషయమై ఇతడు అక్కడి బ్రిటిష్ రాయబారకార్యాలయోద్యోగులతో ప్రస్తావించాడని చాలా వదంతిగా వున్నది. ఐతే, ఈ వదంతి ధృవపడడం లేదు. ఈ విషయమై బ్రిటిష్ రాయబారకార్యాలయోద్యోగులు ఏమీ చెప్పడంలేదు.

కొట్లాట కేసు

సూరేసి రూపాయల జరిమానా

బెజవాడ, ఏప్రిలు 2: ఇక్కడ 1944 జనవరి 13 న కమ్యూనిస్టు పార్టీ వారికీ ప్రజలకూ కొట్లాట సంభవించిన సందర్భంలో పరస్పరంగా దాఖలైన కేసులను బెజవాడ సబ్ మేజస్ట్రేటు విచారించండు రాజేశ్వరరావుగారికీ, కొసరాజు శ్రీరాములుగారికీ చెరి నూరు రూపాయల జరిమానా విధించారు. మిగిలిన ముద్దాయిలను విడిచారు. కమ్యూనిస్టు పార్టీవారు పెట్టిన చార్జీలను కొట్టివేశారు.

కౌన్సిల్ పట్టణ పతనం

పశ్చిమాన మిత్రపురోగమన వేగం తగ్గింది

లండన్, ఏప్రిల్ 3: పశ్చిమ రంగంలో ప్రథమసైన్యం కౌన్సిల్ పట్టణాన్ని ఆక్రమించు కున్నదని జర్మన్ వార్తాసంస్థ ప్రకటన. జనరల్ పాటన్ కవచదళం ఈ రోజు 19 మైళ్లు ముందుకు పోయి గోథా పట్టణ పరిసరాలను చేరింది. అంటే ఈ సేన బర్లిన్ నగరానికి 150 మైళ్ల దూరంలో వున్న దన్నమాట. చెక్ సరిహద్దు 75 మైళ్లలో వున్నది.

రూర్‌వద్ద పలాయన మార్గాన్ని ఏర్పాటుచేసుకోడానికి జర్మనులు జరిపిన ప్రయత్నాలన్నీ విఫలమైపోయినవి. డినువ రైన్ సమీపంలోని వీసెల్ త్రికోణంలో నిన్న తీవ్రయుద్ధం ప్రజ్వలించింది. సప్తమ కవచ దళం ఓస్నాబ్రూక్ పొలిమేర్లలో వున్నది.

కౌన్సిల్ పారిశ్రామిక పట్టణం. జనాభా 1,74,000 రైల్వే ఇంజనులు, రైలుపెట్టెలు ఇక్కడ తయారవుతవి. ప్రధాన రాకపోక సౌకర్యాల కూడలి. అయిన హెర్రోర్డును నవమ సైన్యం సమీపించిందని జర్మను మిలిటరీ విలేఖరి ఫ్రెడెరిక్ సెంట్రోరియస్ తెలియ జేస్తున్నాడు.

వేగం తగ్గిపోయింది

రైన్‌నది ప్రాంతంలో ఇప్పటికి పదిరోజులకంటే అవిచ్ఛిన్నంగా సాగుతున్న మిత్ర విజృంభణ వేగం శాతాత్మకంగా తగ్గిపోయిందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. రూర్‌వద్ద మిత్రచక్రబంధంలో పడిపోయిన జర్మను సైన్యంలో ఉత్తను శ్రేణికి చెందినవారు కూడా వున్నారు. కొన్ని పారాట్రూపు దళాలు కూడా వున్నవి. కొంతమంది జర్మను సైనికులు డ్యూస్‌బర్గు, బాన్‌ల మధ్యకు తిరోగమించారు.

మిత్రదళాలు ఐసెనాచ్‌వద్ద వెర్రాను దాటినవని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది. కౌన్సిల్‌కు 27 మైళ్లు ఈశాన్యంగావున్న వెస్ట్‌ఫీల్డ్‌ను చేరినవి. ఫుల్డా శత్రు నిశ్శేషమైంది.

హాలెండునుంచి ఖాళీ

నాల్గురోజులక్రితం జర్మనులు హాలెండును ఖాళీచేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఇప్పటికి సాగుతునే వున్నది.

బొంబయిలో గాంధిజీ కాలక్షేపం

మహాత్ము నిప్రార్థనా సమయమున అల్లరి

(మా ప్రత్యేక విలేఖరి)

బొంబాయి, ఏప్రిలు 3: స్వంత విషయముగా భావించుచున్న విషయముపై మహాత్ము డుపన్యసించునను తలంపుతో మలబార్‌హిల్ నందలి 'రంగ్రాభవనము' వద్ద ప్రజలు యినుక రాలకుండ ప్రార్థనలకై సమావేశమై యుండిరి. ఆవరణము చిన్నదిగా నుండుట చేత గాంధీజీ దర్శనార్థము ప్రజలు తోసుకొనిరి. తరువాత సుశీలా నాయరుగారి చేయి నలిగిపోయెను. కృష్ణహత్తే సింగుగారికిని, నరహరిపరీఖ్‌గారికిని స్వల్ప గాయములు తగిలెను.

ప్రార్థనా సమయమునమాత్రము ప్రజలు శాంతముగా నుండిరి. ప్రార్థనలైనతరువాత గ్రామశిక్షణములేకుండ ప్రవర్తించినందులకు ప్రజలను చీవాట్లుపెట్టుచు మహాత్ముడు పదినిమిషములపాటు ఉపన్యసించెను. యుద్ధసమయమున బొంబాయి నగరము హింస, పాపము, మద్యపానము, జూదములకు నిలయమైయున్నదని యు, ప్రజలలో ద్రవ్యకాంక్ష పెచ్చుపెరుగుటచే బొంబాయిలో నివశింప భగవంతుడు భయపడుచుండెననియు మహాత్ముడు చెప్పిన మాటలు అగ్రహావేశపరుడగు ఒక ప్రవక్త చెప్పదగినమాటలుగా నుండెను.

గాంధి-గఫ్ఫార్ ఖాన్ల సమావేశం

బొంబాయి, ఏప్రిల్ 3: ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్‌గారు నేటి సాయంత్రము 6 గంటలకు బీర్లా భవనములో మహాత్మునితో కలసికొనెను. ఆ సమయమున మహాత్ముడు పాలుత్రాగుచుండెను. మౌనవ్రతమవలంబించి యుండెను. సరిహద్దు గాంధీయుని కలిసికొనుట తనకెంత ఆనందదాయకముగా నుండెనో తెలుపుచు నాలుగు ముక్కలు మహాత్ముడు కాగితముమీద వ్రాసెను. ఆనంతరము ఆయన ప్రార్థనలకు వెళ్లెను. ఆ. ప్రె.

మహాత్మునినద్దకు కర్ణాటక సంఘ రాయబారము

బొంబాయి, ఏప్రిలు 3: కర్ణాటక కాంగ్రెస్ వాదుల రాయబార మొకటి డి. పి. కర్మారకరగారి నాయకత్వమున నేడు గాంధిమహాత్ముని సందర్శించి కర్ణాటక రాష్ట్రి పరిస్థితులను మహాత్ముని కెరుకపరిచిరి.

శాన్‌ఫ్రాన్సిస్కో సభను వాయిదావేయు వీలులేదు

అమెరికా ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిలు 3: శాన్‌ఫ్రాన్‌సిస్కో సభ వాయిదా పడేందుకు వీలు కావలటూ అమెరికా ప్రభుత్వ కార్యదర్శి స్టెట్టినియస్ గారు పత్రికా విలేఖరులకు ఇలా చెప్పినారు.

"సైనిక రాజకీయ సంఘటనలు సంభవిస్తున్న వేగం క్రిస్కో సమావేశం వాయిదా పడడానికి వీలులేక పోవడమే గాక, పెంటనే డంబర్టన్ ఓక్సులో నిర్ణయమైన పథకక శీఘ్రంగా అమలు జరగాలని అమెరికా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. సభ వాయిదా పడాలని మరే ఇతర ప్రభుత్వమూ వాంఛించుతూ ఉన్నట్లు అమెరికా ప్రభుత్వానికి వర్తమానం రాలేదు."

ఏప్రిలు సమావేశంలో పోలిషు ప్రాతినిధ్యం విషయమై ఇంకా వివిధరాజ్యాల మధ్య సంప్రదింపులు జరుగుతూనే ఉన్నవి. శాన్‌ఫ్రాన్సిస్కోసభకు పూర్వమే ఐక్య పోలిషు జాతీయప్రభుత్వం ఏర్పడగలదని అమెరికాప్రభుత్వం ఆశిస్తూ వుంది. అగ్రరాజ్యాల ఐక్యతకు భంగం కలిగించే ఇటీవల సంఘటనలను గురించి చర్చిల్, స్టాలిన్, రూజ్‌వెల్టులు స్వయంగా సంప్రదించుకుంటూ అంగీకారానికి రావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా స్టెట్టినియస్ తెలియజేసినాడు. శాన్ ఫ్రాన్‌సిస్కో సభకు ఇంకా డంబర్టన్ ఓక్స్ ప్రతిపాదనమే ప్రాతిపదికగా ఉన్నాయని చెప్తూ వోటింగ్ విషయంలో తుదినిర్ణయం ఆ సభదేనని ఇలా వివరించాడు.

"డంబర్టన్ ఓక్స్ ప్రతిపాదనలలో నిర్వచింపబడిన సూత్రాల అన్వయం, వ్యాఖ్యానం వగైరాలన్నీ శాన్ ఫ్రాన్‌సిస్కో సభదేయరలసి ఉంది. అలాగే సంయుక్త రాజ్యాల అసెంబ్లీలో బక్ వోటింగ్ విధానం దేశాల సర్వస్వతంత్రతకూ చుకానికి భంగకరంగా ఉంటుందా, ఉండదా అనే విషయం కూడా శాన్‌ఫ్రాన్‌సిస్కో సభే నిర్ణయించాలి. సంయుక్తరాజ్యాల అసెంబ్లీ స్థాపనకు సంబంధించిన అనేక ప్రతిపాదనలపై శాన్ ఫ్రాన్‌సిస్కో సభలో వోటింగు జరుగుతుంది. ఆ ప్రతిపాదనలు ఏమిటీ అనే విషయం ఇప్పుడు చెప్పడం సాధ్యంగాదు. సాంప్రదాయ సిద్ధమైన విధానాన్ని అనుసరించి సంయుక్త రాజ్యాలు భద్రతా సంఘం ఏర్పడుతుంది భవిష్యత్తుతో యుద్ధాలను నివారించడానికి ఈ మహత్తర ప్రయత్నఫలితం. అన్ని రాజ్యాల ఆమోదాన్ని పొందకలిగేటంత నిష్పక్షంగా ఉంటుందని ఆసిస్తూన్నాను."

క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం అత్యవసరం

బొంబాయి జనసమూహమునకు మహాత్ముని ఉద్బోధ

బొంబాయి, ఏప్రిల్ 3: నేటి సాయంకాలము, ప్రార్థనలైన తరువాత జనసమూహము పట్టపగ్గములు లేకుండ ప్రవర్తించిరి. వారిని సంబాళించుట దుర్ఘటమయ్యెను. బలీయమగు వాలంటీర్ దళ రక్షణతో మహాత్ముని తీసికొని వెళ్లవలసివచ్చెను. మహాత్మునికి కోపము వచ్చెను. ప్రజలను మందలించుచు నాల్గుమాటలు చెప్పవలసిన వాడయ్యెను. ప్రార్థనా సమయమున విన్నపభావము, సంపూర్ణ క్రమశిక్షణము ఎంత అవసరమో వివరించుచు మహాత్ముడిట్లు చెప్పెను: భారతదేశములో మీరు పరిపాలనాధికారమును చెలాయింపవలసిన యెడల ఆత్మనిగ్రహమును మీరు అలవరచుకొనవలసియున్నది. నేను చెప్పదానిని మీరు వినుచెడల, లేపు, బొంబాయిలో నున్నంత కాలము ప్రతిరోజు, నేనిచ్చటికి వచ్చుచుండెదను. నా మాటలు మీ మనస్సులకెంతవరకు పట్టినవో, స్వపరిపాలనమునకు మీ కెంతవరకు అగియున్నారో నేను కనుగొనెదను.

తన హృదయకమలములో భగవంతుని కట్టివేసినవాడు ఆత్మనిగ్రహము గావించుకొనుటకగలడు. నేను ప్రార్థనను వదలివేసితినా, నా స్వాతంత్ర్య పోరాటమును విరమించిన వాడనగుదును; సత్యాహింసలకై నేను గావించుచున్న కృషిని విరమించినవాడనగుదును. మన నల్లడల చోలపాపము జరుగుచున్నది. చాల హింస జరుగుచున్నది. ప్రజలు త్రాగుచున్నారు, జూదమాడుచున్నారు, నలుబదికోట్ల ప్రజలు కేవలము జానెడ ప్రాయులు గానుండి స్వాతంత్ర్యము యొక్క విలువను గ్రహింపకున్నారు. అనేక సంవత్సరములనుండి నేనీప్రార్థనలు జరుపుచున్నాను. భగవంతునియందు నాకు పరమవిశ్వాసము కలదు. సృష్టికర్తయగు భగవంతుని నామరూపగుణములను కీర్తింపనివాడు మానవుడేకాడని అన్ని మతములును ఘోషించుచున్నవి."

(ఆ. ప్రె.)

సర్వసూచనలకు చర్చిలు జవాబు ఇవ్వాలి

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, ఏప్రిల్ 2: సర్వ గారు లండనకు తంతివార్త యీ సమయంలో ఇవ్వడం బాగానేవుంది. కాని ఆసూచనలకు చర్చిలు ప్రధాని జవాబు యివ్వాలి. ఈయుద్ధకాలంలో రాజ్యాంగ విధానంలో మార్పులు చేయడం చర్చిలుకు యిష్టంలేదు. అయిర్లండు విషయంలో కూడా బ్రిటిషువారు యిలాగే నిరాకరించారు. అధినివేశ ప్రతిపత్తి కూడా చాలదని అయిర్లండు ఆఖరుకు సంపూర్ణస్వాతంత్ర్యం నాధించింది. ఈ చరిత్రానుభవజ్ఞానమును చర్చిలుగారు మరచిపోకుండా ప్రవర్తిస్తారా?

ఇతరరాష్ట్రాలలో సంకీర్ణ మంత్రివర్గములను ఏర్పాటుచేయవలెనని సూచించారు. కాని, 93 సెక్షను అమలుపరచబడిన రాష్ట్రాలలో గవర్నర్లు తిరిగి మంత్రివర్గములను ప్రతిష్ఠించుటకు పూనుకొనడం లేదు. సర్వ గారి సూచనలలో సంస్థానాల ప్రమేయం లేకుండా ఫెడరేషను ఏర్పాటు చెయ్యవచ్చునన్నదే విషయమే ముఖ్యాంశము.

అసఫాలీ వైలుమార్పు

అహమ్మద్, నగర్, ఏప్రెలు 3: అసఫాలీగారిని నేడు అహమ్మద్ నగర్ కోటనొకసాలనుండి బదలీ చేసిరి. వారిని ఢిల్లీ తీసికొని వెళ్ళెదరని తెలియుచున్నది.

(ఆ. ప్రె.)

బర్లిన్ వైవిజృంభణ

త్వరలో ప్రారంభం కావచ్చు

వియన్నాదిశగా సోవియట్ పురోగమనం

మాస్కో, ఏప్రిల్ 3: రష్యన్ బలగాలు లీధానదిమీది మాగ్యరోవా పట్నాన్నీ, గ్యోర్, క్రెమ్నిజ్, వీనర్ న్యూస్టాట్ పట్నాలనూ పట్టుకొన్నాయని మార్షల్ స్టాలిన్ ప్రకటించాడు. వీనర్ న్యూస్టాట్ పరిసరాలలోని ఈసెన్‌స్టాట్, న్యూన్‌కర్షన్, గ్లాగ్నిజ్‌లు కూడా లోబడ్డాయి. ఈ పట్నాలన్నీకూడా వియన్నా చేరువను జర్మన్లపన్నబలంగా ఉన్న స్థానాలు.

వీనర్ న్యూస్టాట్ నంచి వియన్నాకు గల రైలు మార్గాలూ, రస్తాలూ అన్నిటినీ రష్యన్లు తెగకొట్టేశారు. వీనర్ న్యూస్టాట్ నుంచి ముందుకుతూగిన బలగాలు వియన్నాకు సగందూరంవరకూ అంటే 11 మైళ్లు చేరువకు చేరాయి.

శాలటాన్ సరస్సుకు అగ్నేయాన నాగికనిస్జాన్నుంచి విజృంభిస్తున్న బలగాలు జర్మన్ల ముఖ్యరక్షణలలోకి జొరబడ్డాయి. బాటిస్లావాకు ఈశాన్యాన మైర్నావ్‌వద్ద రష్యన్ల ఒత్తిడి అధికమైంది.

ఎగువసైలీషియాలో రష్యన్లు లోస్లావ్ జేబరన్ డార్పలమధ్య తెగబడడానికి ఉపక్రమించారు.

ఉత్తరఇటలీలో జర్మన్ల అధీనమైఉన్న రైల్వేమార్గంలో 18 మైళ్ల పైచిలుకు భాగం రష్యన్ల వశమైంది.

డాన్జిగ్‌కు తూర్పున ఇరకాటానబడిన జర్మన్లు పరంపరగా తిరుగుదాడులు చేస్తున్నారు.

బర్లిన్‌పైకి మార్షల్ రుకోవ్ విజృంభణ పునఃప్రారంభం కావచ్చునని జర్మన్లు ప్రకటించారు.

ప్రధాని చర్చిల్‌తో వేవెల్ సమాలోచన

సమగ్రమైన సంప్రతింపులు తిరిగి జరగవచ్చు

లండన్, ఏప్రిల్ 3: ఈస్టర్ సెలవులలో లండన్‌నుంచి వెళ్లిపోక పూర్వమే వైస్రాయి వేవెల్ ప్రభువు ప్రధాని చర్చిల్‌తో సమాలోచన జరిపాడని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. వేవెల్ ప్రభువుకూ, ప్రధాని చర్చిల్‌కూ మధ్య సమగ్రమైన సమాలోచనలు ఉత్తరోత్తరా మళ్లీ జరుగుతవి.

లండన్ సమీపంలోని పల్లెపట్టులో వేవెల్ ప్రభువు గోల్ఫ్ ఆటఆడుతూ ఈస్టర్ సెలవలు గడిపాడు. ఈరోజే లండన్ చేరి ఇండియా కార్యదర్శితో తిరిగి సమాలోచనలు ప్రారంభించాడు.

మూడీ లండన్‌చేరాడు

ఇండియాప్రభుత్వ హోంమెంబరు సర్ ఫ్రాన్సిస్ మూడీ, హోంశాఖ కార్యదర్శి శ్రీ గ్రాన్‌స్మిత్ లండన్ చేరారు. ఇండియన్ సివిల్ సర్వీసు కు భావినియామకం లనుగురించీ, పోలీసు ఉద్యోగాలనుగురించి వీరు ఇండియా కార్యదర్శితో చర్చిస్తారు.

ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్.

బెజవాడ.

ప్రకటన

31-12-1944 తేదీతో అంతమైన అర్ధ సం॥ నకు, ప్రిఫరెన్సు షేరు హోల్డర్లకు 6% వంతునయున్నూ ఆర్డినరీ షేరు హోల్డర్లకు 4% వంతునయున్నూ (పన్ను లేకుండా) యింటరిమ్ డివిడెండు ప్రకటించుటకు డైరెక్టర్లు సంతసించుచున్నారు. డివిడెండు బెజవాడలో చెల్లించబడును. 24-3-1945 తేదినాటికి కంపెనీ రిజిష్టరులో నమోదుకాబడియున్న షేరుహోల్డర్లు యావన్మందికి 15-4-1945 తేదీ లగాయితు డివిడెండు వారంట్లు జారీచేయబడును.

డైరెక్టర్లబోర్డువారి అనుమతిని

(సం) ఆర్. కే. ఎన్. గజపతిరాజు.

మేనేజింగు డైరెక్టరు, మేనేజింగు ఏజంట్సు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర బ॥ సప్తమి 1945 సం॥ ఏప్రిల్ 5 గురువారం సూ॥ స ఉ 8-11 పూసా తె 4-2 వర్జ్యం ప 1-13 మొ 2-50 వరకు.

బ॥ అష్టమి ఏప్రిల్ 6 శుక్రవారం సూ॥ స ఉ 8-2 ఉసా తె 4-8 వర్జ్యం ప 12-1 మొ 1-37 వ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ అధికచైత్ర బ॥ సప్తమి గురువారము

రవాణా విధానం

యుద్ధం ముగిసేలోపలనున్నూ, యుద్ధానంతరమున్నూ ప్రభుత్వం వారు అవలంబించబోయే రవాణావిధానాన్ని గురించి రవాణా శాఖా సభ్యులు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు కేంద్ర శాసన సభలో చేసిన ప్రసంగం ప్రజా ప్రతినిధులను తృప్తిపరచలేక పోవటం సహజమే. ఇప్పటివరకు ప్రభుత్వంవారికి రవాణా విషయంలో ఒక నిర్ణీతమైన విధానం లేదన్నది సుప్రసిద్ధము. ఇందు మూలంగా రైల్వేకంపెనీలున్నూ, కొలదిమంది పెట్టుబడిదారులెవ్వరో లాభాలు పొందుతున్నారు తప్ప, ప్రజలకు ఏమాత్రం సౌకర్యం కలగటంలేదు. మదరాసు యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘంవారీ విషయమై చర్చించి, బస్సు సర్వీసును ప్రభుత్వంవారు స్వయంగా నిర్వహించడం ఉచితమని తీర్మానించారు. తక్కిన రాష్ట్రములవారు గానీ, కేంద్ర ప్రభుత్వంవారుగానీ ఈ అభిప్రాయంతో ఏకీభవించినట్లు లేదు. రవాణా విషయంలో రైల్వేలకున్నూ, ఇతర వ్యాపారస్థులకూ పోటీ ఏర్పడటంగానీ, ఉభయులకూ సహకారం లేకపోవటం గానీ కోరదగిన విషయంకాదు. అందుచేత ప్రజాక్షేమాన్ని పాటించేట్టయితే, రైల్వేకంపెనీవారూ, ప్రైవేటు వ్యాపారస్థులూ ఏకీభవించి సౌష్ఠవమైన ఒక విధానాన్ని అవలంబించడం అవసరం. అంతవరకు ప్రభుత్వంవారి సదుద్దేశాన్ని అంగీకరించవచ్చు. కాని, రవాణాశాఖాసభ్యులు సూచించిన సమీకరణ పద్ధతిలో ప్రస్తుతం బస్సు సర్వీసులు నిర్వహించుకునే చిన్నచిన్న వ్యాపారస్థుల హక్కులకు భంగ మేర్పడదన్న హామీ లేదు. విశేషించి నిదేశీ పెట్టుబడితో నిర్వహించబడే రైల్వేకంపెనీలు స్వలాభంకోసం పాటుబడేటంతగా ప్రజల సౌకర్యాలను పాటించడం లేదని ఎల్లరూ ఎరిగిన విషయమే. బస్సుల నిర్వహణలో ఈ రైల్వే కంపెనీలు ప్రధాన భాగస్వాములైన పక్షంలో ప్రస్తుత రైల్వేవిధానంకంటే ఇది మేలుగా వుంటుందని భావించేందుకు ఆధారంలేదు. భారతదేశంలో 40,000 మైళ్లకు మాత్రం రైలుమార్గమున్నది. రమారమి 5 లక్షల మైళ్లు రోడ్డువేయబడి వున్నది. ఈ ప్రదేశమంతటిలోనూ బస్సుల ద్వారా తప్ప మరొకవిధంగా ప్రజల ప్రయాణ, రవాణాసౌకర్యాలను నడపడం సాధ్యపడటానికి ఎక్కువ అవకాశం లేదు. రాష్ట్రప్రభుత్వం వారు గానీ, స్థానిక సంఘంలుగానీ ఈ బస్సు సర్వీసులను నిర్వహించడంవల్ల ప్రజాసౌకర్యాలు పాటింపబడటమే కాకుండా, ఇందువల్ల వచ్చే విస్తారమైన ఆదాయం యుద్ధానంతరం ప్రజల సుఖాధారాలకు వినియోగించబడేందుకు వీలేర్పడుతుంది. కాబట్టి, ఏరాష్ట్రప్రభుత్వ మైనాసరే, బస్సు సర్వీసును స్వతంత్రంగా నిర్వహించ దలచిన సమయంలో కేంద్ర ప్రభుత్వంవారు అందుకు అడ్డు పెట్టరని విశ్వసిస్తున్నాము.

రవాణాశాఖా సభ్యులు సూచించిన కంపెనీల నిర్మాణ మేవిధంగా రూపుదాల్చుతుందో స్పష్టపరచబడలేదు. ఈ కంపెనీలలో విదేశీ పెట్టుబడి దారులకే ఎక్కువ అవకాశం ఏర్పడగలదన్న అనుమానాలను సర్ ఎడ్వర్డు బెంథాలుగారు తొలగించలేక పోయినారు. శ్రీ అనంతశయనంగారు చెప్పినట్టు ఆంగ్ల వ్యాపారస్థులు భారతీయుల పేర్లతో కంపెనీలు స్థాపించి వ్యాపారం నడుపుకోటానికి తయారవుతున్నారు. ఈ మూడు పేరుల వ్యాపారం దేశీయవర్తకానికి దెబ్బ తగలకుండా చూడటం ప్రభుత్వం వారి ముఖ్యకర్తవ్యం. ఇదిగాక, బస్సులుగాని, లారీలుగాని నడపటానికి ఏ మాత్రం అవకాశంలేని గ్రామ ప్రాంతాలు దేశంలో విస్తారంగా వున్నవి. ఈ ప్రాంతంలో దీర్ఘకాలం వరకు నాటు బండ్లు ఉపయోగించక విధిలేదు. ప్రస్తుతం బండ్లుగాని, చక్రాలకు రబ్బరు పట్టాలుగాని, ఇరుసులు, బండ్లు వగైరా చిక్కకపోవటంచేత ప్రజలు నానా యిబ్బందుల పాలవుతున్నారు. కాబట్టి, దేశమంతటా రోడ్లు పడేవరకు ప్రభుత్వం వారి నాటుబండ్లను ఉపేక్షించటానికి వీలుండదు. ఈపరిస్థితులు నన్నిటిని గమనించి ప్రభుత్వంవారు ప్రయాణికుల సౌకర్యానికీ, దేశీయవర్తకానికీ, వస్తుతముండే బస్సుయజమానుల హక్కులకూ భంగకరం కానట్టి విధానాన్ని అవలంబించవలెనని కోరుతున్నాము.

శిల్పికి పండిత పంత్ రాక

శస్త్ర చికిత్సార్థం

న్యూఢిల్లీ ఏప్రిల్ 2: పండిత గోవింద వల్లభ పంత్ గారు వరిబీజం శస్త్ర చికిత్స నిమిత్తం యీరోజున ఉదయం ఇక్కడికివచ్చారు. వారిని జోషి నర్సింగ్ హోమ్‌కు తోడ్కొనివెళ్లారు. డా॥ జోషి గారు పంత్ గారిని యీరోజున పరీక్షచేస్తారు. శస్త్ర చికిత్స జరపటానికి తేదీ యింకా నిర్ణయం కాలేదు. పంతుగారికి ఢిల్లీ వాతావరణంవల్ల ప్రయాస కలుగలేదు. డా॥ జోషి గారు మూడుగోర్జులపాటు వారిఆరోగ్యాన్ని గమనించి తరువాత మరి కొందరు నిపుణులతో ఆలోచించి శస్త్ర చికిత్స జరుపగలరు. శస్త్ర చికిత్స జరిగి ఆరోగ్యం బడయగనే పండిత పంతుగారు మహారాష్ట్రం కలుసుకోవాలని ఉద్దేశించియున్నారు.

తాను విడుదలై మూడు రోజులైనా కాలేదనీ అట్టి సందర్భమున తాను దేశపు రాజకీయ పరిస్థితి గూర్చి అభిప్రాయం తెలుపడం భావ్యము సాధ్యము కాదనీ కొన్నాళ్లపాటు పరిస్థితి గమనించిగాని అభిప్రాయం తెలుపలేకుండదనీ పండిత పంత్ గారు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో చెప్పారు.

పంతుగారికి సంపూర్ణంగా విశ్రాంతి అవకాశం యివ్వాలని డా॥ జోషి గారు ప్రజలకు విన్నవిస్తున్నారు.

కేంద్ర అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ భులాభాయి దేశాయి గారు యీనాళ సుధాళ్మాం పంతుగారిని చూచారు. (అ. ప్రె)

శ్రీహరికృష్ణ మెహతాబ్ గారు

సంబాల్పూర్, ఏప్రిలు 2: శ్రీ హరికృష్ణ మెహతాబ్ గారు శనివారం రాత్రి పొద్దుపోయి యిక్కడికి వచ్చారు. వారిని పోలీసులు సంబాల్పూరుపట్టణ జైలులో వుంచారు. అ. ప్రె.

చెన్నరాష్ట్ర చేనేత మహాసభ తేదీల మార్పు

ఈ 6, 7, తారీఖుల్లో నుండి పేటలో జరుగుచుండవలసిన చెన్నరాష్ట్ర చేనేత కార్మికుల మహాసభ ఈ 14, 15 (శని ఆదివారాలు) లలో జరగవలసి నిశ్చయించబడింది. గాంధి ప్రణాళిక కర్తలు నాగాయ్ అగర్వాలగారు ప్రారంభోత్సవం చేస్తారు. డా॥ మల్ల రమాకాంతరావుగారు అధ్యక్షత వహిస్తారు.

మంత్రివర్గ ఆలోచనయే తూడదు

శ్రీ వి. వి. గిరిగారి హెచ్చరిక

బ్రిటిషు తంత్రమునకు లోబడరాదనుట

మదరాసు, ఏప్రిల్ 3: శ్రీ వి. వి. గిరిగారు మాజీమంత్రి కాంగ్రెస్ మంత్రివర్గాలు లేర్పడుచు కొందరి యాత్మములను ఖండించుచు నేడిట్లు ప్రకటించిరి: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను, యితర నాయకులను విడుదల చేయక ముందు, మంత్రివర్గాలు లేర్పరచేవారు ప్రకటించుట చాల ప్రమాదకరము. కార్మిక సంక్షేమ్యతను చెడగొట్టి కార్మికులకు దయ మములను అణచివేయుటకు కొందరు కార్మిక నాయకులను యజమానులు ప్రోత్సహించువల్లే బ్రిటిషు ప్రభుత్వంవారు గూడ కాంగ్రెసు నాయకులను కాదని, యితరులను యిట్టి సహకార కార్యక్రమానికి ప్రోత్సహించి, ప్రపంచానికి కాంగ్రెసు బలహీనతను చెల్లడి చేయుదురు. ఇట్టి సందర్భములలో, కాంగ్రెసు వర్కింగు కమిటీ విడుదలపొంది, సమావేశమయి నిర్ణయించక ముందు, ఏ విషయం పైనైనా కాకముందు, కొందరు మంత్రివర్గాలు లేర్పరుచ వాంఛించుట, అనుచితము, అయుక్తము, రాజకీయ వివేకము, అధర్మమునను." బ్రిటిషువారికి దూరదృష్టియున్నచో ఇండియాను సమాన హోదాతో మాసుకొని ప్రత్యుతగనుండి లాభం పొందాలంటే, ముందుగా కాంగ్రెస్ నాయకులను జైలునుండి విడుదలచేసి, వర్కింగ్ కమిటీ సమావేశమై జాతీయ ప్రభుత్వ స్థాపన గూర్చి నిర్ణయింప అవకాశమీయవలెను. బ్రిటిషు వారేగాక, మనం ప్రాంతి సోదరులందు సమావేశమయిన రాజ్యాలన్నియు ఇండియా యొక్క రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యమునకు పూచీ పడవలెనని గిరిగారు సూచించిరి.

గిరిగారు నిన్నటే ఢిల్లీనుండి వచ్చిరి. గంజాం, విశాఖపట్నం జిల్లాల నుండి కేంద్ర శాసనసభ్యునిగా, కె. యస్. గుప్తగారిస్థానే ఎన్నికకు తాము నిలువదలచుకోలేదని చెప్పిరి.

ఉత్కళంలో మంత్రివర్గ నిర్మాణము

పదంతులు నిరాధారములని విశ్వనాథదాస్

కటకము, ఏప్రిల్ 2: సరిహద్దు రాష్ట్రములలో మంత్రివర్గ మేర్పడిన తరువాత ఈ రాష్ట్రములలోనూడ కాంగ్రెస్ పార్టీవారు అధికారము స్వీకరింతురను వదంతులు ప్రబలెను. నూతన ఒరిస్సా ప్రధాని శ్రీ విశ్వనాథదాసుగారు మహాత్ముని చూడబోవుచున్నారను వార్త ఈ వదంతులకు బలము చేకూర్చెను. ఈ వదంతులు కేవలము నిరాధారములని నేడు శ్రీ విశ్వనాథదాసుగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు చెప్పిరి. "ఈ రాష్ట్రములో మంత్రివర్గ నిర్మాణమునకు సంబంధించి అవకాశములను గూర్చి చర్చించుటకు నేను మహాత్మునివద్దకు గాయుభారము చెప్పుటలేదు. ఇందు విషయమై మా వైఖరి సుస్పష్టముగానే యున్నది. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను విడుదల చేయునంతవరకు, మాకు వలదో నొప్పంగు స్వేచ్ఛ వారికి లభించువరకు అధికారం స్వీకరణమనుట మాకు ఆలోచింపబడలదు. ఈ ఉద్దేశం విషయమై సందేహముగాని, అనుమానమునుగాని యెంతమాత్రము వుండరాదు. గత జనవరిలో చెరసాలనుండి విడుదలయిన నాటినుండియు ఇప్పటివరకు మహాత్ముని చూచు అవకాశము నాకు కలిగియుండకపోవుటచే నా అంతట నేనే వారి సందర్శనము కోరి వారితో మాట్లాడ వెళ్లుచున్నాను" అని శ్రీ విశ్వనాథదాస్ గారు చెప్పిరి. (స్వ. వి)

మంత్రివర్గాలు ప్రజాసేవకు ఉపకరించవు

డా॥ ఖాన్ సాహెబ్‌కు గాంధిజీ లేఖ

డా॥ ఖాన్ సాహెబ్‌కు మంత్రివర్గం ఏర్పాటుకునుగురించి గాంధిజీ గ్రాసిన లేఖాంశములంటూ హరిజన్ పత్రికలో ప్రకటితమైన వృత్తాంతాన్ని బాగపూర్ టైమ్స్ పత్రిక ఉల్లేఖించినది.

"పశ్చిమోత్తర పరగణాలలో ప్రజలు ముఖ్యంగా హిందువులు, సిక్కులూ అసంతృప్తులయి వున్నారు కనుక సరాయి బహద్దుర్ మీరుచంద్ ఖన్నా, వారితో వచ్చినవారు సవివరంగా నివేదించినారు. నాకు చాల బాధ కలిగింది. మంత్రివర్గాలంటే, వ్యక్తిగతంగా, నాకు నచ్చదు. వాటిద్వారా ప్రజాసేవ చేయలేమని నేను అనుకుంటున్నాను. కాని ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు సేవచేయుగలమని మీరు భావిస్తే, మీరు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరమూ లేదు. మంత్రివర్గ స్వరూపం విషయం మీకే వదిలివేస్తున్నాను."

దీనిమీద బొంబాయి క్రానికిల్ జర్నల్ ఇలా వ్యాఖ్యానిస్తూ ఉంది.

పశ్చిమాంధ్ర లీగ్ మంత్రి వర్గాన్ని బలపర్చడం కోసరం చేస్తున్న ప్రచారం ఇది. గాంధిజీ ఈ విధంగా సాంఘిక సమస్యకు ప్రాధాన్యం ఇచ్చివుండరు. ప్రత్యేగా పశ్చిమోత్తర రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పాటుచేసే విషయం అంతా గఫార్ ఖాన్ గారికే వదలివేయబడింది. ఈ జాబులో సరిహద్దు గాంధి ప్రస్తావే లేదు. ఈలాంటి ప్రమాదకరమైన ప్రయోగానికి అవకాశం లేకుండా గాంధిజీ వ్రాసిన లేఖనే అధికారరీత్యా ప్రకటించడం మంచిది.

బెంగాలులో అనధికార సలహాదార్లు(?)

కలకత్తా, ఏప్రిల్ 2: బెంగాలులో 93 వ సెక్షను పరిపాలన క్రింద జరుగవలసిన తాత్కాలిక యేర్పాట్లను గూర్చి ప్రస్తుత సమయమున పార్లమెంటరీవర్గముల వారు మాటలాడుకొనుచున్నారు. 93 వ సెక్షనును త్వరలో ఉపసంహరించుకొనుటకు అవకాశము లేకపోవుటచే కొందరు అనధికార సలహాదార్లను నియమించు అవకాశము లేకపోలేదని కొంతమంది పార్లమెంటరీ పరిశీలకులు నమ్ముచున్నారు.

ఎసెంబ్లీ స్పీకరగు గౌ॥ సయ్యద్ మషీరుద్దీన్ గారు నేడు గవర్నరును దర్శించిరని తెలియుచున్నది. (యు. ప్రె.)

బెంగాల్ గవర్నరుతో నాయకుల సంభాషణ

కలకత్తా, ఏప్రిలు 3: బెంగాలు ఎసెంబ్లీ ప్రతిపక్ష వర్గ నాయకుడగు ఫజులుల్ హక్ గారు నేటి ఉదయము గవర్నరును కలిసి కొన్ని పథకములతో వివిధపక్షముల బలాబలములను గూర్చి చర్చించిరి. అధికార కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ కె. ఎస్. రాయ్ గారు గూడ నేడు గవర్నరును మాటాడుదరని అనుకొనుచున్నారు. త్వరలో రాష్ట్రమునందు మంత్రివర్గ మేర్పడుటకు గల అవకాశములనుగూర్చి, ఈ సమావేశములకు యేదో సంబంధము కలదని పార్లమెంటరీ వర్గములవారు తలచుచున్నారు. (అ. ప్రె.)

చిమూరు అష్టి ఖైదీల ఉరిశిక్షలు

బొంబాయి ప్రజల ఆందోళన

(మా ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఏప్రిల్ 3: కోర్టులో హేబియస్ కార్పస్ దరఖాస్తు పెట్టుటకలవ చిమూర్ ఖైదీల ఉరిశిక్షలను ఆపుచేసిరను వార్తను, సంతోషము, ఆశ్చర్యము కలిగించువార్తను నేటి సాయంకాలావసాన సమయమున బహు కొద్దిమందిమాత్రమే వినిరి. నేడు బొంబాయి పౌరుల మనములను నిస్పృహ నిరాశ, లోలోన అడంగియున్న ఆందోళనను ఆవేశించి యుండెను. ఈ ఉరిశిక్షలు తప్పనని తలచి వారంరోజులకు సంసిద్ధులవ చుండిరి.

నేడు జరిగిన హరితాళములో అపూర్వమగు విస్మయమేమనగా, నగరమునందలి కోట్లపై రాకపోకలన్నియు పదినిముషములపాటు బందయ్యెను. 65 బట్టల మిల్లులు మూతపడెను. వాడిబజారం మారక వ్యాపారస్థులు చిమూరు ఖైదీల కుటుంబములకు 85 వేల రూపాయలు మహాదేవదేశాయి స్మారక నిధికై 10 వేల రూపాయలు విరాళము లిచ్చిరి.

పిటిషను ఇండియా ప్రభుత్వానికి పంపలేదు

నాగపూరు, ఏప్రిలు 3: చిమూర్ అష్టి ఖైదీల తరపున ఇ. పి. సి. 54 సెక్షను క్రింద కేంద్రప్రభుత్వానికి శ్రీ. ఆర్. కె. మనోహర్ గారు పంపగోరిన పిటిషను పంపబడలేదని మధ్యరాష్ట్ర ప్రభుత్వపు జుడిషియల్ సెక్రటరీగారు పై న్యాయగాదికి తెలిపారు. (యు. ప్రె.)

ఉరిశిక్షా నిరసన హర్తాళం

గుడివాడ, ఏప్రిల్ 3: చిమూరు, అష్టి యుద్ధాయిల ఉరిశిక్షను నిరసన తెల్పుతూ నేడిక్కడ అంగళ్లన్నీ కూరగాయలకొట్ల సహా మూసివేసి పూరా హర్తాళం చేశారు.

సరోజినీనాయుడుగారి విజ్ఞాపన

శ్రీమతి సరోజినీ నాయుడు గారు చిమూరు అష్టిఖైదీల ఉరిశిక్షను తొలగించి, వారికి ఖైదుశిక్షనుమాత్రమే విధించుట బ్రిటిషువారి దాక్షిణ్యభావమును, వెలడించుటయగును. అటువంటి దయాదాక్షిణ్యమేదైనా ప్రకటితమైతే ఒకఅద్భుత మహిమకల వారు విడుదల చేయబడినట్లగును.

నిలిపియుంచవలెనని హైకోర్టు ఉత్తరువు

హేబియస్ కార్పస్ పిటిషన్

నాగపూరు, ఏప్రిల్ 3: అష్టి చిమూర్ ఖైదీల తరపున దాఖలుచేయబడిన హేబియస్ కార్పస్ దరఖాస్తుపై తీర్పుచెప్పేవరకు వారి ఉరిశిక్షలను నిలిపియుంచవలె నని సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వానికి నాగపూరు హైకోర్టు యీరోజున ఒక నోటీసును అందజేసింది.

ఈ ఖైదీలను జెయిలునందు నిర్బంధంలో నుంచడం ఎంతవరకు న్యాయమను నేనమయము ప్రశ్నిస్తూ డా॥ టి. డి. కేదార్ యీనాళ మధ్యాహ్నం కోర్టులో ఒక దరఖాస్తు దాఖలుచేశారు. న్యా॥ డబ్ల్యూ. ఆర్. పురానిక్, న్యా॥ వి. ఆర్. హోమస్ గార్లు గల ఒక డివిజను బెంచి ఆ దరఖాస్తును దాఖలు చేసుకొని విచారణ గోజున పార్టీలు హాజరగుటకు గవర్నమెంటువారు నోటీసు జారీచేసింది.

ఉరిశిక్ష విధింపబడిన అష్టి చిమూర్ ఖైదీలు 7 గురి తరపున యిపుడు దాఖలు అయియున్న హేబియస్ కార్పస్ దరఖాస్తులో యీలా తెలుపబడెను. ఈ 7 గురికి ఉరిశిక్షలను ఒక పెషలు ట్రిబ్యునలు విధించింది. ఆ ట్రిబ్యునలు యిపుడు రద్దయినది. ఏ విచారణమండలి ఉరిశిక్ష విధించెనో ఆ విచారణ మండలియే ఉరిశిక్షయటానికి ఆర్డరు చేయవలసి యున్నదని దరఖాస్తులో తెలుపబడెను.

అడ్వొకేటు జనరలు సాయంత్రంగా న్యాయమూర్తులఎదుట హాజరై దరఖాస్తు విచారణను మరుసటిరోజున జరపాలని కోరాడు. వేరే ఆటంకము విచారణచేస్తూ ఉండే కారణమున యీ విచారణ రేపు తీసుకొనేదానికి వీల్లేదని న్యాయమూర్తులన్నారు. హేబియస్ కార్పస్ దరఖాస్తు విచారణ రాబోవువారం జరుగవచ్చును.

స్పెషలు ట్రిబ్యునలు యీ కేసును విచారించటానికి అధికారంలేదనీ అట్టి నిర్ణయంకూడా న్యాయవిరుద్ధమనీ యింతకు పూర్వంకూడా యీ ఖైదీల తరపున ఒక హేబియస్ కార్పస్ దరఖాస్తు దాఖలు చేయబడెను. అపుడు దానిని హైకోర్టు గారు త్రోసివేశారు.

రాజుగారికి విన్నపాలు

బొంబాయి, ఏప్రిల్ 3: బొంబాయి మునిసిపలు కాంగ్రెసు పార్టీవారు బొంబాయి జాతీయ క్రైస్తవ పార్టీవారు చిమూర్ ఆస్టి ఖైదీల పరిశిక్షలను సాధారణ శిక్షగా మార్చాలని విన్నవిస్తూ రాజుగారికి వైస్రాయికి కేబిలు పంపారు.

బి. ఇ. ఎస్. టి. పనివారి యూనియను కార్మికులు చిమూర్ యూనియనువారు సభ చేసి చిమూర్ అష్టి ఖైదీలకు కనికరంచూపమని కోరుతూ తీర్మానాలు చేశారు.

కిర్లోస్కర్‌వాడి కార్మికులు వైస్రాయికి, మధ్యరాష్ట్ర గవర్నరుకు యీరీతి నే జ్ఞప్తిని అందజేసిరి.

హరతాళములు

చిమూర్ అష్టి ఖైదీల విషయమై అఖిలభారతం ప్రకటించే నిమిత్తం జలగాన్‌లో హరతాళం జరిగింది. అన్ని మార్కెట్లు మిల్లులు మూయబడినవి. ఖైదీలను కనికరించాలని కోరుతూ పలు వాణిజ్యసంస్థలు వైస్రాయిగారికి తంతివార్తలు పంపినవి.

మెడ్రాస్ వాణిజ్యసంఘ విజ్ఞప్తి

చిమూర్ ఖైదీలను కనికరించాలని కోరుతూ కలకత్తాలో భారతీయ వాణిజ్య సంఘం వైస్రాయికి మధ్యరాష్ట్ర గవర్నరుకు తంతిపంపించింది. చిమూర్ ఖైదీలను కనికరించాలనే పిటిషను నిరాకరింపబడుటగూర్చి తమ ఆక్షేపణ తెలిపేనిమిత్తం గాంధీ యానివర్శిటీ విద్యార్థులు చాలామంది ఈరోజు తమ తరగతులకు హాజరుకాకుండా ఖైదీల ఉరిశిక్షను మార్చాలని కోరుతూ తీర్మానం గావించిరి.

న్యూఢిల్లీ

న్యూఢిల్లీలో అనేక వ్యాపార కొట్లు స్టాక్ ఎక్స్ఛేంజి చిమూర్ ఖైదీల దినోత్సవం హరతాళం చేశాయి.

కరాచి, షోలాపూరు అహ్మదాబాదులలో కూడా హరతాళం జరిగింది.

పత్రికా సంపాదకుల విజ్ఞప్తి

నాగపూరు, ఏప్రిల్ 3: నాగపూరులోగల 7 పత్రికల సంపాదకులు చిమూర్ అష్టి ఖైదీలశిక్షలను తగ్గించి వారిని రక్షించాలని కోరుతూ గవర్నరు వైసిక కార్యదర్శికి తంతిపంపారు. అ. ప్రె.

రూజువెల్టుకు రవ్వంతలో ప్రాణగండం గడిచింది

క్యూటా, ఏప్రిల్ 3: రూజువెల్టు, యాల్టా సమావేశం తర్వాత అమెరికాకు తిరిగి వెడుతూండగా, ఒక జర్మన్ సబ్మెరైన్ బాణంనుండి రత్వంతలో తప్పించుకు బయటపడినట్లు తెలస్తోంది. ఈ సబ్మెరీన్ అంతపూర్వం వారం రోజులు జిబ్రాల్టరి జలసంధివద్దకు మహా గడబిడ చేసింది.

అనంతర అమెరికన్ ఉద్యోగులు స్పెయిన్ అధికారుల సాయంతో నాజీలదుష్టులుటూ మిత్రమండలికి వ్యతిరేకంగా పనిచేస్తున్న గూఢచారివర్గం ఉంటున్న ఇల్లును పట్టుకొన్నారట.

ప్రభుత్వ అధ్వర్యాన బస్సు సర్వీసు

అసెంబ్లీలో అధిక్షేపణ

సర్ బెంథాల్ గారి సమాధానం

ఢిల్లీ, ఏప్రిలు 3: ఢిల్లీ అసెంబ్లీలో నేడు గోవింద దేశముఖుగారొక విరామ తీర్మానమును ప్రతిపాదించుటకు అనుమతి కోరిరి.

బొంబాయి రాజధానిలోని మాసూరు నందు బ్రహ్మాశ్రమమును గవర్నమెంటువారు తమ వినియోగార్థము యిర్వదలసినదిగా ఉత్తరువుచేసిరి. ఈ బ్రహ్మాశ్రమ అవరణలో ఆలయమొకటి యున్నది. ఇదిగాక హిందువులకు పవిత్రమైన ఒక మఠమున్నూ అంబరఖాదును భక్తులనుయోగుల తాలూకు కొన్ని కుటీరములున్నూ కలవు. ఈ ఆశ్రమమును గవర్నమెంటువారు తమ వినియోగార్థము తీసికొనేయెడల, ప్రభుత్వమువారియెడల హిందువులకు విద్వేషము హెచ్చగలదనియు అందువల్ల యీ విషయమును జరూరుగా యీ సభలో యిప్పుడు చెర్చించవలెననియు గోవింద దేశముఖుగారు చెప్పిరి. ఈ ఆశ్రమమును గవర్నమెంటువారు తీసికొనవలసిన యెడల యిర్వవలసి యుండునని ముందుగా ఒక హెచ్చరిక చేసి యున్నట్లుగా మాత్రమే నాకు తెలియును. సదరు ఆశ్రమము కావలెననే ఉత్తరవు జారీ చేయబడినట్లుగా నాకు తెలియదు. ఆ విషయమై బొంబాయి ప్రభుత్వమువద్దనుండి కావలసిన సంజాయిషీని నేడు తెప్పించుటకు సాధ్యముకాదు.

రామచంద్రాగారు చెప్పిన సమాధానఫలితంగా యీ జరూరు తీర్మానం గురువారం వరకు నిలిపియుంచడమైనది.

రైల్వేబస్సు సర్వీసులు

రైల్వే అధికారులే కొన్ని బస్సు సర్వీసులను నిర్వహించు నిమిత్తం రైల్వే బడ్జెటులో రూ 82 లక్షలు ప్రత్యేకింపబడెను. కాని యీ మొత్తమునకు ఒక్కతీర్మానం ప్రతిపాదింపబడి ఆమోదింపబడుటవల్ల ఆ మొత్తము సభవారిచే మంజూరు చేయబడలేదు. అందువల్ల తిరిగి ఆ మొత్తమును మంజూరు చేయవలెనని రహదారి శాఖాసభ్యులైన సర్ ఎడ్వర్డు బెంథాలుగారుకోరుచు సదరు మొత్తము ఎందుకు ఉద్దేశింపబడినదో వివరిస్తూ యీలా చెప్పారు.

యుద్ధావసరమైన అనేక రవాణాలు జరుగుచూ జరుగవలసి యున్నందున రైల్వేలకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంది. జనులు ప్రయాణించేసే రైళ్లలో జనసమ్మర్దం ఎక్కువగా ఉంది. అందువల్ల వాగనులకున్న ప్రయాణీకుల బండ్లకున ఒత్తిడి తగ్గించు నిమిత్తం రైల్వేఅధికారులే కొన్ని బస్సు సర్వీసులను నడిపించవలసి వచ్చినదన్నారు. ఇప్పుడున్న బస్సు సర్వీసులతో రైల్వేవారు పోటీ చేయడం కూడా మంచిపనికాదు. అందువల్ల ఇప్పుడున్న బస్సుసర్వీసు కంపెనీలలోనే రైల్వేవారు కూడా భాగస్వాములుగాచేరి కొంత పెట్టుబడి పెట్టవలెను.

కేంద్రశాసనసభ ఉపఎన్నిక

10 తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తులు పంపాలి

కార్యదర్శి ప్రకటన

కాకీబుద్ద, ఏప్రిలు 4: యస్. సంజీవరెడ్డిగారు ప్రధాన కార్యదర్శి ఆట్లు ప్రకటించుచున్నారు:—

విశాఖపట్నం - గంజాం నియోజకవర్గమునుండి కేంద్రశాసనసభ ఎన్నికకు అభ్యర్థులగ నిలువదలచినవారు, ఏప్రిలు 9 వ తేదీలోగా, రాష్ట్రీయ కాంగ్రెసు అసెంబ్లీ కార్యాలయానికి రూ 50 రుసుముతో గూడి దరఖాస్తులు పంపాలి. 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోగా బెజవాడలోని జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ ఆఫీసులో పద్దులు యిచ్చినా యివ్వవచ్చును. రాష్ట్రీయ కాంగ్రెసు కార్యకర్తగను 10 వ తేదీన బెజవాడలో 1 గంటకు సమావేశము అభ్యర్థిని ఎంచును. కార్యవర్గ సభ్యులందరు యిదే నోటీసుగ వెంటి తప్పక సభకు విచ్చేయ పార్థిసులు

సర్ సప్రూ వైస్రాయిని కలిసినారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: సర్ తేజబహదూర్ సప్రూగారు ఇవ్వాళ వైస్రాయిని కలుసుకొన్నారు.

లక్ష్మీకాంతంహత్య కేసు

నిన్నమధ్యాహ్నం విచారణ

మద్రాసు, ఏప్రిలు 4:

నిన్నమధ్యాహ్నం కోర్టువారు మరల సమావేశమైనపుడు ప్రాశస్త్యమను సాక్షిగా 12 ఏండ్లు లక్ష్మీకాంతం స్నేహితుడు పాటసదూ అయిన గోపాలస్వామి కట్టి సాక్ష్యం ఇవ్వడం ఇల్లా చెప్పాడు:- గత జరు 7 వ తేదీ రాత్రి లక్ష్మీకాంతంతోపాటు నేనుగూడా సర్గుణం ఇంటికి వెళ్లాను, వడివేలుమీద కంప్లెయింటు తయారుచేసి మర్నాడు పైపుచేయించుకు రమ్మని వకీలు చెప్పాడు. రాత్రి 11½ గం॥ ల వేళ మేము బయలుదేరి జనరల్ కాలిన్సరోడ్డుపుండా రండన్సరోడ్డు దాపులకు వచ్చాం. ఎవరో 7, 8 మంది మనుష్యులు మమ్మల్ని వెంటనంటినట్లు అనిపించింది. లక్ష్మీకాంతం ఆగి లఘుశంకచేసుకొన్నాడు. వాంటన్సరోడ్డు ట్రాంలైనుమీద ఇద్దరు వ్యక్తులు కనిపించారు. మాదారిన మేము మూలైరోడ్డును పట్టుకున్నాం వెనుతిరిగి చూశాం కాని ఎవరూకనిపించలేదు లక్ష్మీకాంతం ఇంటిదగ్గిరలోనే ఒక రిక్షా కనిపిస్తే అతణ్ణి అక్కడ వదలేసి నేను ఇంటికి పోయా. మర్నాడు లక్ష్మీకాంతాన్ని వకీలుతో పాడిచారని విని ఆసుపత్రికివెళ్లాను సర్గుణం కనిపించగా సంగతి సందర్భాలు అడిగితే చెప్పాడు. రాత్రి కలిగిన అనుభవం చెప్పాడు.

కోర్టువారి ప్రశ్నకు సమాధానంగా సాక్షి రాత్రి తమకు అనుమానంగా తట్టిన రోడ్డు వాడే ఈ సంఘటన తటస్థించినందువల్ల రాత్రి చెన్నంటిన వాళ్లే ఈ పనిచేసి వుండాలనీ, రోడ్డువాడ దీపాలు లేకపోవడంవల్ల మనుష్యులను చహరా చెప్పలేనని సర్గుణంతో చెప్పాననీ చెప్పాడు.

రిక్షావాడి సాక్ష్యం

తర్వాత 8 వ తేదీ ఉదయం లక్ష్మీకాంతాన్ని సర్గుణం ఇంటికి తీసుకువెళ్లిన రిక్షావాడు గోపాలు ప్రాశస్త్యమను తరపు సాక్ష్యంలో. ఇల్లా చెప్పాడు:—ఆ నాడు సరసవాకం హైరోడ్డులో ఉండగా పంచపనులు చేసుకొని ఒక మనిషి మడ్రాస్ సెంట్రికి రిక్షా వస్తావా అన్నాడు. సరేనని నేను ఆవకలు ఇంటికి తీసుకువెళ్లా. అరగంటసేపు ఉన్నాడు. నే నీమధ్యన వెత్తలి కమలటానికి బయటపడివెళ్లి వచ్చేసరికి అయన కొంత దూరం నడిచి అప్పుడే పోయిన్నాడు. నేను నా బండిలో ఎక్కించుకొని జనరల్ కాలిన్సరోడ్డువెంట పొమ్మంటే పోతున్నాను. కొంతదూరం వెళ్ళేసరికి వెనకనుంచి ఇద్దరు మనుష్యులు దుడుకువచ్చారు. ఒకడు బండిని యీడ్చి వెనక్కి తోసి కత్తితో బండిలో మనిషిని పొడిచ

వేలం నోటీసు

విశాఖపట్టణము జిల్లాబోర్డు

విశాఖపట్టణము జిల్లాబోర్డుకు చెందిన పల్లికు మార్కెటులు 1945-46 సంవత్సరముకు సరి అయిన పాటలు రానందున ఖాయముకాక ఉండి పోయిన సంతలు 10-4-1945 తేదీని పగలు 11 గంటల లగాయతు తొలి వేలాము నోటిఫికేషను మరతుల ప్రకారము తిరిగి వేలాము వేయబడును. పాడదలచినవారు వేలాము స్థలము మొదలయిన వివరములకు లోకలుఫండు ఓవరుసీర్ల ఆఫీసులలోగాని జిల్లాబోర్డు ఆఫీసులోగాని భోగట్టాచేయవచ్చును.

పైసిడెంటు,
విశాఖపట్టణం జిల్లాబోర్డు.

నోటీసు

శ్రీకాకుళం సబుజడ్జి కోర్టులో
O.S. 36/30 V.S.C.E.P. 41/43

వాది (D. H.):—విజ్ఞాపురపు కోదండరావుపంతులుగారు.

ప్రతివాదులు (J. Ds.):—వసంతరావు బుచ్చి సుందర్రావుపంతులువగైరాలు.

పైనెంబరు అమలు మొత్తం రాబట్టే నిమిత్తం ప్రతివాదులు తాలూకు పాలకొండ తాలూకా దోసరిదీని మనురారాయుడు వల్ల అగ్రహారం పెట్టు మెరక పల్లములు సుమారు య 1100-0 లు వకటవ లాటుగాను, డిటో గ్రామంలో యున్న య 24-0 లు పరిమితి గల మెట్టు పల్లం భూములు రెండవ లాటుగా నున్నూ పై కోర్టువారియెదుట తే 18-6-1945 దీని పగలు 11 గంటలలగాయతు 5 గంటల వరకు వేలం వేయించబడును. పాడుకొన దలచినవారు పై కోర్టువారియెదుట వాయిదా నాడు హాజరయి పాడుకొనవలెను.

1 వ లాటు పరిమితి య 1100-0 లు.
2 వ లాటు పరిమితి య 24-0 లు.

1 వ లాటు తే 8-10-31 దిన ప్రతివారులు భోగ్‌మల్ షాహుకారుగారి పేర వ్రాసిన రు 11,000-0-0 లు తనఖా బాకీన్ని తే 28-6-32 దిన ప్రతివారులు శిప్రసాద్ షాహుకారుగారి పేర రు 8480-1-9 లుకు వ్రాసియిచ్చిన తనఖా బాకీకిన్ని లోబడి సర్కారువారి పాట రు 12,000/-లు.

2 వ లాటు సర్కారువారిపాట రు 5000 లు.

(సం.) పి. సీతారామయ్య,
డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)



కుష్ఠు, బొల్లి
వగైరా మేహమచ్చలు, రెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స : క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో, (రిజిష్టర్డు) గోపాంపురం, తూర్పుగోదావరి జిల్లా.

జె. డబ్ల్యు. డిపోవారి
గ్రేవ్ యానిక్
పసిపిల్లల వైద్యమునత్యేకనిపుణులు డాక్టరు ఐ.యస్.యన్ (ఆర్.ఐ.యం.పి) గారిచే తయారైనది.
కాకినాడలో మనదేశపు మూలికలతో చిడ్డపుట్టిననాటినుండి నుపయోగించిన ఏవ్యాధి లున్నను నివారించి ఆరోగ్యమును, బలమును సదా కాపాడును, వేసకువేలు సీసాలు మందుల షాపులలోనేగాక అన్నిఅంగళ్లలోనూ అమ్ముచున్నారు.
ఏజంట్లు కావలయును [illegible]

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?
మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా గ్రాత్తన్మేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

భారత స్త్రీల మానభంగము

కేంద్రఎసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : ముగ్గురు అమెరికను సైనికులు కలకత్తాలో నౌకవిధిలో పట్టపగలు ముగ్గురు భారత స్త్రీలను ఒక టాక్సీ బండినుండి బయటికిలాగి, ఒకచిన్న మోటారుకారులో తీసికొనిపోయి మానభంగమొనర్చి అసన్‌సాలువద్ద వదలివేసిన విషయము నిజమేనా? అని నేటి ఉదయము కేంద్ర ఎసెంబ్లీలో నవాబ్ సిద్దిక్ అలీఖాన్‌గారు పృచ్ఛచేసిరి.

సర్ రిచర్డు టాటెన్‌హాంగారు సమాధానమొసంగుచు యిందు విషయమై ప్రభుత్వమువారికి సంగతులేమియు తెలియలేదనియు, ఈ ఉదంతము జరిగినట్లు కలకత్తా పోలీసులకుగాని, అసన్‌సాలు పోలీసులకుగాని ఫిర్యాదు గానింపబడలేదని తాను నిర్ధారణగా తెలిసికొనెననియు చెప్పిరి.

దేశమునందలి ఒక ప్రదేశమునుండి మరియొక ప్రదేశమునకుపోవు లేఖలను పరిశీలనాధికారులు పరిశీలించుచుండిరని సి. ఎమ్. త్రివేదీగారు సభవారికి తెలిపిరి.

చట్టములు 6 చర్చింపబడెను

ఢిల్లీ, ఏప్రిలు 2: నేడు ఢిల్లీఅసెంబ్లీ సభలో ప్రభుత్వపక్షమువారు ప్రతిపాదించిన 6 చట్టములు పరిష్కరింపబడెను. 7 వ చట్టమును గూర్చిన చర్చ జరుగుచుండగా నేటికి సభ ముగిసెను.

కార్మికులకు జీతం నష్టం లేకుండా కొన్ని సెలవు దినములు ఫ్యాక్టరీలలో ఉండవలెననినిబంధించుచు ఫ్యాక్టరీలఆక్టు సవరణ చట్టమును డా॥ అంబేద్కరుగారు (కార్మిక శాఖాసభ్యుడు, ప్రతిపాదించెను. సంవత్సరం మొత్తంమీద 7 రోజులు జీతం నష్టంలేకుండా సెలవు యివ్వాలి అని నిబంధింపబడెను. అనంతశతకుసం అయ్యంగారు 7 రోజులు 10 రోజులకు హెచ్చించవలెనని కోరిరి. వారు కోరిన మార్పు ఆమోదింపబడెను.

ఇండియను కంపెనీల ఆక్టు సవరణ చట్టమును ఆర్.అజీజుల్ హక్‌గారు ప్రతిపాదించారు.

పనివాని ప్రావిడెంటు ఫండుకు యజమాని చేర్చెడి ప్రావిడెంటు ఫండు మొత్తమును సదరు యజమాని కొన్ని సందర్భములలో తిరిగి ఉపసంహరించుకొనుటకు యీ సవరణచట్టము అవకాశ మిచ్చుచున్నది.

రోడ్లస్థాయి సంఘములలో నుండుటకు అసెంబ్లీ మెంబర్లు 8 మంది ఎన్నుకోబడవలెనని రహదారీ శాఖాసభ్యుడు బెంథాలుగారు ప్రతిపాదించిన తీర్మానం సభవారిచే ఆమోదింపబడెను.

వర్తకపు పరకుల వ్యాపారస్థుల చట్టమునకు సవరణ చట్టమొకటి సభలో ఆమోదింపబడెను.

వ్యాపారవస్తు నామకరణ స్వామ్య సవరణ చట్టముకూడా సభలో ఆమోదింపబడెను.

పూర్వశాసనముల రద్దుచేయుటకు ఉద్దేశించిన చట్టమును లామెంబరు ప్రతిపాదించారు. ఇదికూడా అసెంబ్లీలో ఆమోదింపబడెను. ఈ చట్టము ననుసరించి అమలులో లేనటువంటి కొన్ని పాత చట్టములను ఆర్డినెన్సులను రద్దుచేయుటకు అవకాశము కలదు.

1945 సం॥ కేంద్రప్రభుత్వపు చమురు ధాన్యాల కమిటీచట్టమును సెలెక్టు కమిటీకి నివేదించవలెనని జే. డి. టైసనుగారు తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీకాకుళానికి కాలేజీ

అవశ్యకమని ప్రజాభిలాష

శ్రీకాకుళం, ఏప్రిలు 1: ఈ మ్యునిసిపల్ హైస్కూలు 89 వ వార్షికోత్సవం నిన్న జరిగినట్లు ఇక్కడ కాలేజీ స్థాపించవలెనని గాంధీలామ వ్యక్తమైంది. విజయనగరం మహారాజావారి కాలేజీ ప్రధాన ఆంగ్లాధ్యాపకుడు శ్రీ మేకూరు శ్రీరామమూర్తిగారు ఉత్సవాధ్యక్షత వహించారు.

రాజధానిలోని మ్యునిసిపల్ స్కూళ్లన్నిటికి ఇది పెద్దది. 1856 సంవత్సరంలో ఈ పాఠశాల స్థాపితమైనది మొదలు గొప్ప విద్యావేత్తల యాజమాన్యాన మెలగింది.

ఇంత పెద్ద హైస్కూలుకు ఇంతకాలం నుంచీ కాలేజీగా మార్చక పోవటం ఈ పట్నవాసులదే లోపమనీ ఈ పాఠశాలకు 35 వెండి రూలింగ కప్పులు, 142 వెండి మెడల్సు ఇంకా ఎన్నో బహుమతులు ఇచ్చిన జిల్లాప్రజలకు ఇదేమంత గుర్తుకారం కాదని హెడ్మాస్టరు టి. వి. యల్. నరసింహారావుగారు చెప్పారు. జిల్లాకు ఒక కాలేజీ అవసరమనుకుంటున్న ఈ తరుణంలో సత్వర ప్రయత్నం చేయాలన్నారు.

వరసన్నపేటవంటి చిన్న పాఠశాలకు ఎనిమిదివేలు గ్రాంటు ఇస్తూ ఇంత పెద్ద స్కూలుకు 25 సం॥ల నుంచీ 2 వేలే ఇస్తూన్నారనీ కనీసం పదివేలైనా ఇవ్వవుననీ ఆందోళన చేయాలనీ తమ్మా లక్ష్మీనరసింహంగారు చెప్పారు.

బొబ్బిలి హెడ్మాస్టరు శ్రీ రావికంటి శ్రీరామచంద్రరావు గారు సాక్షాంటు స్కీము యుద్ధానంతర విద్యావిధానం గురించి ఉపన్యసించారు.

సభాధ్యక్షులు ఉపాధ్యాయ వృత్తి యెంత గొప్పదో తెలుపుచూ, ఈ వృత్తి వారిని యెంత హీనంగా చూస్తున్నారో చెప్పారు. ఉపాధ్యాయులకు మిగతా ప్రభుత్వాధికారులతో సమానమైన దర్జా కలిగించాలన్నారు. త్వరలోనే ఇక్కడ కాలేజీ భోజన, వసతి గృహాలతో ఏర్పాటు చేయాలని చెప్పారు.

విద్యార్థులకు 35 వెండి కప్పులు, 142 వెండి పతకాలు, 200 పుస్తకాలు, మెరిటు సర్టిఫికెట్లు జిల్లా విద్యాధికారిగారి శ్రీ ఎ. వి. సుబ్బారావుగారు పంచి పెట్టారు.

భక్త రామదాసు, మర్చెంటు ఆఫ్ వెనీస్ నాటకాల్లోని కొన్ని అంకాలు ప్రదర్శించిన తర్వాత హెడ్మాస్టరు అభినందనాలతో సభ ముగిసింది.

శ్రీకాకుళంజిల్లా విడగొట్టాలి

శ్రీకాకుళం, ఏప్రిలు 1 : నిన్న ఇక్కడజరిగిన మునిసిపల్ హైస్కూలు 89 వ వార్షికోత్సవంలో శ్రీకాకుళంజిల్లా విడిగా ఏర్పాటుచేయాలనీ, పబ్లిక్ చార్జీ కట్టించటం అవసరమనీ ప్రముఖులు ఉపన్యాసక్రమంలో చెప్పుకొచ్చారు.

శ్రీకాకుళంలో సరస్వతులసు బ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతను ఈ 1 న జరిగిన సభలో మల్లాది విశ్వనాథశర్మగారు 'సత్యం శివం సుందరం'ను గూర్చి, ఆర్. ఎస్. రామచంద్రరావుగారు సంస్కృతి. దాని సమన్వయమునుగూర్చి, యం. శ్రీరామమూర్తిగారు శ్రీహరనాథ మతమునుగూర్చి, అబ్దుల్ సత్తార్ సాహెబ్‌గారు హిందూ ముస్లిం ఐక్యమునుగూర్చి ప్రసంగించారు

స్వాతంత్ర్యోత్సవం జరిపారని

మూడుమాసాలు శిక్ష

ఈ జనవరి 26 న గుంటుపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవం జరిపి జండా కట్టారని పెదర్ల వేణుగోపాలరావు, కానం పూడి వెంకటరత్నం, కోగంటి చలపతిరావు, కాళూరి వెంకటేశ్వరరావు, గారపాటి వెంకటేశ్వరరావు గార్లకు బెజవాడ సబ్ మేజస్ట్రేటుగారు చెరి మూడు మాసాలు శిక్ష విధించారు. వేణుగోపాలరావుగారికి బి. క్లాసు సిఫారసు చేశారు.

ఉత్తరవిశాఖ బాధానివారణకు

సహాయం

రణుకు తాలూకా అత్తిలిపట్టణ కాంగ్రెసు సమితి సమావేశం మార్చి 30 న జరిగింది. యడ్లపల్లి వీరన్నగారు ప్రెసిడెంటుగానూ, మద్దిల బాపిరాజుగారు కార్యదర్శిగానూ కార్యనిర్వాహకవర్గం ఎన్నికలు జరిగినవి.

ఉత్తరవిశాఖజిల్లా క్షామబాధానివారణ నిమిత్తం అన్నివిధాలా సహాయం చేయడానికి తీర్మానించారు.

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు సమావేశం జనాబ్ హాసీఫ్‌గారి అధ్యక్షతను ఈ 1 న సమావేశం అయింది.

ఉత్తరవిశాఖజిల్లా కరువునివారణార్థము విశాఖాలను సమకూర్చడానికి ఒకదళాన్ని స్థాపించారు. (స్వ. వి.)

తెనాలి, ఏప్రిల్ 2: ఉత్తరవిశాఖాలో క్షామనివారణ కేంద్రాలను చూట్టానికీ, నిర్మాణకార్యక్రమ నిధి వసూలుకూ శ్రీ కట్టూరు చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డి శరణు రామస్వామిచౌదరి, మోటుపల్లి బాబుగార్లు నిన్న ప్రయాణమై వెళ్లారు.

శివభారత వర్ధంతి: కవిసన్మానం

ప్రొద్దుటూరులో మార్చి 31 న శివభారత వర్ధంతి, మహాకవి సన్మాన మహోత్సవం జరిగింది. శ్రీ జి. కృష్ణమూర్తిగారు స్వాగతం ఇచ్చారు. డా॥ చిలుకూరి నారాయణరావుగారు ఆంధ్ర సారస్వత చరిత్రలో ఒక మహాకావ్యానికి వర్ధంతి జరిపే మహాభాగ్యం శివభారతంతోనే ప్రారంభమవటాన్ని గూర్చి విపులంగా ఉపన్యసించి సభను ప్రారంభించారు. బ్రహ్మశ్రీ రూపావతారం శేషశాస్త్రులవారు అధ్యక్షత వహించారు.

వెల్లాల చిదంబరశాస్త్రిగారు ఆర్. నరసింహాచార్యులుగారు, హెచ్. దేవధానంగారూ కవిగారినిగూర్చి కవిత్వాధిక్యాన్నిగూర్చి ప్రసంగించారు. వి. ఉమామహేశ్వరుడుగారు మొదలయినవారు శివభారతంలోని కొన్నిరసవత్తర ఘట్టాలను శ్రావ్యంగా చదివి వినిపించారు. సభకు రాజాలని వేటూరి శివరామశాస్త్రిగారు మొదలయినవారి అభినందనములు చదవబడినవి. సాయంత్రం సభ జరిగింది. రాయలసీమ ప్రముఖులు మూలా నారాయణస్వామిగారు, ఆర్. సూర్యనారాయణరావు (సర్వెంటు ఆఫ్ ఇండియా సొసైటీ) గారు సభావేదిక నలంకరించారు. వి. ఉమామహేశ్వరుడు కవిగారిని గూర్చి ప్రసంగించారు. గడియారం రామకృష్ణశర్మగారు మొదలయినవారు కవిగారిని ప్రశంసించారు. కవిగారి విద్యార్థులు వెండి పళ్ళెమును పూలతో నింపి కానుక పెట్టారు. కవిగారిని, అధ్యక్షులను ప్రారంభకులను శాలువలతో సత్కరించారు. వేటూరి శివరామశాస్త్రిగారు పంపిన శివభారత సమీక్ష, మంగళాశాసనాలు చదవబడినవి. దుర్భాక రాజశేఖరశతావధానిగారు పద్యరత్నములతో కవిగారిని బహూకరించారు. కవిగారు సముచితంగా ప్రత్యుత్తర మిచ్చారు.

ముస్లిం సంస్థ

గిద్దలూరు, మార్చి 30: ఇక్కడి మహమ్మదీయుల రాజహుసేనీ దర్గాలో సమావేశమై ఒక ముస్లింపంచాయతీ స్థాపించారు. జనాబ్ నసీబ్ సాహెబ్‌గారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

తేనీటి విందు

విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు వారు ఇరవై ఒక్క సంవత్సరం బ్యాంకు అధ్యక్షులుగా పనిచేసి విరమించుకొన్న శ్రీ సి. రాజగోపాలాచారి (అడ్వొకేట్) గారికి గౌరవించటానికి తేనీటి విందు చేశారు.

గుంటూరులో కట్టెల కొటకం

గుంటూరు, మార్చి 30: గుంటూరులో వంటచెరుకు డిపోలలో రెండువారాలనుంచీ వంటచెరుకులేదు. రేషన్ కార్డులు తీసుకొనివెళ్లినా కర్రలులేవు అని చెప్పుచున్నారు. ప్రజల ఇబ్బంది మిక్కుటంగా ఉంది.

సోడాల లోటు

గ్యాసు సిలెండరుల సప్లయి లేనందున గుంటూరులో సోడాలు దొరకడంలేదు. ఉన్నచోట ధర చాలా ఎక్కువ. సోడాలు లేనందున ప్రజలు బాధపడుతున్నారు. సోడాలు అమ్మేవారు స్థానిక ఉద్యోగస్థులతో తమ కష్టాలు తెలియజేస్తారట.

మూడువారాల శిక్ష

తెనాలి, మార్చి 30: తెనాలి క్లాత్ మర్చంట్ ఆలపాటి సోమయ్యగారు ఎక్కువ ధరలకు గుడ్డలు అమ్మారనే స్పెషల్ డ్యూటీ కలెక్టరు నిన్న 3 వారాలు శిక్షవిధిస్తూ తీర్పుచెప్పారు.

కూరల దుకాణాలులేవు

కర్నూలు, ఏప్రిల్ 1: ఇక్కడ కూరగాయల మార్కెట్‌లో ఇవాళ ఎవరూ అంగళ్లుపెట్టలేదు. దుకాణ దారులనుండి ప్రభుత్వం నిర్ణయించినధరలకంటె ఎక్కువగా కంట్రాక్టుదారులు కోరుతూన్నందున దుకాణదారులు మార్కెటులో అంగళ్లు పెట్టడానికి నిరాకరించారు. ప్రజలు కూరగాయలకువచ్చి ఉత్తచేతులతో తిరిగి వెళ్లారు. కొందరుమాత్రం వీగుల్లో తెగి సరుకు అమ్మారు.

ప్రశంససభ

అదవాని, ఏప్రిల్ 2: భీమన్నగణి ఇత్యాది బిరుదాంచితులు శ్రీయాడికి తిప్పాజోస్యులవారు వ్రాసిన బ్రహ్మాండపట, శింగుమార, ఘటజోధన చక్రకటముల ప్రశంసకు బళ్లారిలో సబ్‌కలెక్టరుగారి అధ్యక్షతను సభజరిగింది.

రాజమండ్రిలో ఈ 1 న శ్రీ వి. వి. నరసింహ ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతను రాజమహేంద్రవరం అల్యూమినియం కార్మికసహకార వుత్పత్తి విక్రయసంఘం ప్రారంభ ఉత్సవం జరిగింది.

బందరులో కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠస్థులు శ్రీ విమలానంద భారతీ స్వాములవారు 'జగదంతర్యామిత్వం' అనేదాన్నిగూర్చి ఈ 1 న ఉపన్యసించారు.

నడక నియమాలు

బెజవాడలోశిక్షణ

బెజవాడ, ఏప్రిల్ 2:

బెజవాడ పోలీసువారు సిటీ రూల్సు అమలులోపెట్టారు. ప్రజలు అల్లాగే నడవాలని ఏర్పాట్లు చేస్తున్నారు. మామూలుగా అందరూ ఎడమపక్కను నడవాలి అనే ఆచారాన్ని తప్పించి కుడిపక్కను నడవాలని రూలుచేశారు. మొదటిరోజున సుమారు 5 వందలమందిని 8 గంటలకు పట్టుకొని సాయంత్రం 2 గంటలదాకా పోలీసుస్టేషనులో ఉంచి తర్వాత బెంచి కోర్టులో హాజరు పెట్టారు. అక్కడ రూపాయి మొదలుకొని 5 రూపాయల జాకా జరిమానాలు విధించారు. సాయంత్రందాకా ప్రజలు అన్నాహారాలు లేక ఎండలో ఉండిపోవలసి వచ్చింది. ప్రాసిక్యూటు చేయబడిన వారిలో చాలామందికి ఎందుకు పోలీసువారు ఆపారో తెలీదు.

గవర్నరుపేటలో బి. సెంటు రోడ్డు ప్రకాశంరోడ్డు జంక్షనునుంచి కూలీ. ఫుట్‌పాత్సు లేవు. ప్రజలు రోడ్డుమీదికి వస్తే పక్కను నడవాలని చెప్పకుండా వాళ్లను ఒకమూల కూలవేశారు. ఇదేమిటని కొందరు తెలుసుకోబోతే వాళ్లను గూడా ఆజనంలో కలిపివేశారు. ఈసమూహంలో కోర్టు వాయిదాలకు వచ్చిన పల్లెటూరివారున్నారు. వారికి కోర్టు వాయిదాలు పోయినవి. ఏమీచెప్పకుండా వార్నింగు ఇవ్వకుండా ఇలా చేసినందుకు ప్రజల్లో చాలా అలజడిగాఉంది.

మదరాసు రేడియో

ఏప్రిల్ 6 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 వి. తమల. మ॥ 1-0 మహిళా మండలి (తెలుగు) మ॥ 2-10; సా॥ 7-15 టి. ఏ. వెంకట్రామయ్యరు. మ॥ 3-0; సా॥ 4-30 ఏ. సుబ్బరావు. సా॥ 5-30; రా॥ 9-15 శిష్టు శ్రీరామశాస్త్రి (వీణ) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2.5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసతరంగిని. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9.30 అర్జున తీర్థయాత్ర - హరికథాకాలక్షేపం (తెలుగు) శ్రీ పి. రాజగోపాలభాగవతర్.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-45 కే. వి. నటరాజన్. సా॥ 6-0; రా॥ 8-15 కే. యస్. వకీరుస్వామి పిళ్లై (నాగస్వరం) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 4:

వేరుసెనగ: (531 పౌ॥ రా॥ 1-కి ఎక్సు పోస్టు గిడ్డంగులు) క్రాత్తరకం మెషిన్‌పప్పు డిటో ఫీమువెం 60-0-0 వేరుసెనగమూలె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి చెక్కురకం 145-0-0 147-0-0 ఎక్సు పెల్లెట్ (పేల్చి పొట్టుతో సహా) 160-0-0 పెంకాయమూలె 38 పౌనుగం రద్దా 1-కి స్టాకులేదు కొబ్బరికాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లెరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 200-0-0. పత్తెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి (ఎల్లిరరర) 50-2-0 పెట్లా బంగారు తులం 72-14-0. పీచువెండి తులము 100-కి (రెడి) 131-8-0 తులం వెండి 1-కి 1-5-6. పేల్చాలు ప్రత్యేకం.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కాటారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాట్సిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఏప్రిల్ 3:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25½	25½
వాయిదా	25½	25½

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ. 8-8-0

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, ఏప్రిల్ 3:

వేరుసెనగలు కొటామాండల్ పప్పు — ఇండియా తూర్పుకోస్తా సరుకు టన్ను 1 కి నామమాత్రం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ. 30-15-0	పౌ. 30-15-0

డిటో పశ్చిమకోస్తా సరుకు టన్ను 1 కి నామమాత్రం

	పౌ. 30-15-0	పౌ. 30-15-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 3

న్యూయార్కు దూది: మే	22.11 / 22.11
జూలై	21.89 / 21.89
ఆక్టోబరు	21.42 / 21.42
డిసెంబరు	21.32 / 21.32
జనవరి	21.25 / 21.25
మార్చి	21.23 / 21.23
మే	21.15 21.15
జూలై	20-91/20-95.

అక్టోబరు — —

మిడ్లింగ్ హాజరు	22.47
జూలై (గరిష్టధర)	21.93
(కనిష్టధర)	21 88

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెల	21.91
చివర ..	21.78
క్రిందటి ముగింపు వెల	21.8
చివర ..	21.699

చెమట పొక్కులు, గజ్జిమొదలగువాటికి మీఅమోఘనివారిణి
జాంబక్
మంట, పోట్లు
అంతమొందించును
జాంబక్ అట్టి ఉపశాంతి నిచ్చుచుండగా ఇంతమంది మనుష్యులు, చెమట పొక్కులచే, మంటలచే, దురదలచే, తదితర వేసంగి చర్మవ్యాధులచే బాధపడుట చాల ఆశ్చర్యముగా నున్నది. జాంబక్‌లోని వనమూలికల నూనెలు మీ చర్మములోనికి త్వరగా యింకును. ఈ విధముగా చర్మమును కాపాడి, ఆరోగ్యమును చేకూర్చును, ఎందువల్లననగా మాడిపోవుచున్న నూత్యుని వేడికి దేహములో ఎండిపోయిన, ప్రకృతి సిద్ధమైన నూనెలను జాంబక్ చేకూర్చును.
ఏజంట్లు:—మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.
ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.
ZAM-BUK
ఇందు జంతువుల క్రొవ్వు లేదు.



ఆధునిక సుందరీ మణులకు రెండు సౌందర్య దోహదములు.
ఆఫ్‌గన్ స్నో
ఇండియాలో తయారైన సౌందర్యదోహదము
ముఖ లావణ్యము కంటె అందమైనది మరియొకటి లేదు. అందువల్ల తమ సౌందర్యమునకు గర్వపడు సుందరీమణులు యీదోహదమును విశేషముగా వాడెదరు.
ఆఫ్‌గన్ గ్లిసరిన్ సబ్బు
శరీరమును శుభ్రపరచి తలమీది చుండును, ఒంటి మలినమును పోగొట్టును. తుమ్మెద రెక్కలవలె నల్లని నిడుపాటి వెంట్రుకలను పెంచి, శరీరమును నవశరీర కుసుమపేశలముగా నొనర్చి ముఖమునకు యెనలేని అందమును గూర్చును.
MANUFACTURED BY: E. S. PATANWALLA, BOMBAY 12
SOLE AGENT
PATANWALA LTD
182-184, ABDUL REHMAN STREET, BOMBAY 3.
GRAMS: "OTTODUNYA" PHONE 20769



500 పౌనుల బహుమతి
గ్యారంటీగా పనిచేయునదే మేము యిచ్చెదము
Vitalin SUPREME
100 సంవత్సరముల వయస్సులోనూడ 24 సంవత్సరములలో యౌవనోత్సాహము అనుభవింపుడు.
వింటోన్ (విటమిన్ టానిక్) వాడి, మంచి ఆరోగ్యము, బలము ధాతుపుష్టితో నిండి నిబిడీకృతమైన యౌవనదశ పొందుడు.
వింటోన్ వల్ల కలిగే శీఘ్రపటుత్వ ఫలితమునకు స్త్రీలు పురుషులు ఆశ్చర్యమొందుచున్నారు. ప్రతిరోజు బలము ధాతుపుష్టితో జీవిత సౌఖ్యమనుభవించుడు. బలహీనతగాను, నీరసముగాను వుండి కృశించి, అకాల వృద్ధాప్యము పొంద నవసరము లేదు. పురుషులు చురుకుగాను, మంచి ధైర్యముగాను, యౌవనముగాను వుందురు. స్త్రీలు మంచి ముఖవికాసముకలిగిన పడుచుదనముతో సమ్మోహనకరముగా వుందురు. ఆరోగ్యము, ఆకారము, శరీర మనోశక్తులు పూర్తిగా మార్పుజెందును. మీ అసలు వయసుకంటె వింటోన్‌వల్ల 15, 20 సంవత్సరములు తేలికవయస్సుగా నుందురు. ఆది మీ ఆకలిని హెచ్చించును. ఒకవారంలో 5 మొదలు 10 పౌనుల మించి మాంసము పెంచును. వింటోన్ మీ కనులకు నూతనశక్తి కలిగించును. నెక్కిస్టు సుందరంగా మారును. శరీరమునకు బాగా పటుత్వము చేకూరును. మీ స్వరూపము నూరు రెట్లు వృద్ధిపొందును.
పాశ్చాత్య దేశమంతటా వింటోన్ యిక్షజ్ఞుల మూలముగా వాడబడును. సామాన్యులు యీ పద్ధతి అనుసరింపజాలరు. అందువల్ల యిండియాలో యిది మాత్రలుగా గారకును. ఈ మాత్రలను సేవించిన యెడల సమాన ఫలితములే చేకూరును. వృద్ధాప్యమును పోగొట్టి శరీరమునకు మంచి ఆరోగ్యము, యౌవనబలము చేకూర్చుటకు వింటోన్ గ్యారంటీగా పనిచేయును. వింటోన్ అన్నిరుతువులలోను తీసికొనవచ్చును. నిరపాయకరమైనది. శిల్లిపాలవలె శరీరమును పెంచుటకు అవర్మమైనది. నేటినుండియే వింటోన్ వాడ ప్రారంభించుము వింటోన్ సీసా ఖరీదు రు 5-4-0 లు.
గ్యారంటీ:—అంతులేని డబ్బు బహుమతిగా యిస్తామని ప్రకటనచేసే బుద్ధిమంతులు చాలమంది వున్నారు. అట్టి ప్రకటనలకు

మేము రు. 1,000 నవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాత్రము, మెస్మరిజం వగైరా సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవారెవరైనాసరే ఆలోచించుకున్నదీ ఎంతకష్టమైనదైనాసరే, చేరికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషములుపోవును. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో మంచియందుపొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో దిస్సాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు రాలివాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 12 ధర రు. 18 మాత్రమే. 2 (2-102)

పనిచేయలేదని బుజువైతే ఖరీదు వాపసుచేస్తాం.

MOHANI BHANDAR (REGD.), (A.P.M.)
P. B. 233, LAHORE.

2880 Victims a day!
MALARIA
MALARIDOL
మలేరిడాల్
మలేరియా, తలనొప్పి, జ్వరము, నాడీవ్యాధి నివారణ చేయును.
2, 27, 100, 500, 1000 బిళ్ల ప్యాకింగులో కొనుక్కు అందరిచేత దొరుకును.
JAMBU & CO. TRIVAGAR, MADRAS

ఆర్డర్లు సంపాదించుటకు మా ప్రతినిధి, దక్షిణ మండలములు ఆంధ్రజిల్లాలు, హైదరాబాద్ స్టేట్‌లో సంచారము చేయును.

భేతాళార్కు డైమండ్ వర్క్స్
చెన్నిన్ వజ్రములు
ఉన్నతమైన తయారింపు.
యస్ వెంటర్స్:
చెన్నిరాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

ప్రకటన

ముద్దనూరు గ్రామం. గుది నరసింహులు 2 4 45 లో జంబులమడుగునుండి ముద్దనూరికి వచ్చునపుడు క్రింద కనుపరచిన రు 900/- నూరు రూపాయలనోట్లు చోరీ అయినవి. యీ కనిపెట్టి క్రింద అడ్రసుకు తెలుపువారికి రు 100/- బహుమానం యివ్వబడును.

Madras A/57 నెం. 358418, 358419, 358420, 358421, 358422, 358423, 358424, 358425, 358426.

అడ్రసు: నంకదార సుబ్బరంగయ్య,
మైను వోనరు, ముద్దనూరు, (కడప).

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గుడగుడమనుబాధ, మూల, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచేడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కానీ ఆందోళన కవసర మేమి? డాక్టర్లు చెప్పినట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బులన్నింటికి శ్రేష్ఠమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడుడు. అది బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) నుపరచి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధ నంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డ యొక్క పేరులను మెల్లగా కడిపి పసిబాలల రేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈసారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చినప్పటికి లేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే బాధ అంతపోయి బిడ్డ యెట్లు హాయిగాఆడుకొనుచుండునో చూడుము.

అన్ని మందుడుకాణములలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia కొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేకవిధములుగా ఉపయోగపడును. ప్రతి సీసాలోను పూర్తివివరములు పంపబడును. నేడే ఒక సీసాను కొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 82-V

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సకాలములో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. ఆలస్యము కాకమునుపే, వ్యాధి ముంచుకవచ్చి రోగిని నిరాశపరిచి కన్నీరుకొని చాకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కునారా కరుప్ ఖరీదు పౌ॥ 1-కి రు5/-లు. ప్యాకింగ్ పోస్టేజిచేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

వైద్యాధారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)
CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.

ఆసాములో కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమం

జిల్లా కమిటీలు స్థాపించుటకు తీర్మానం

గౌహాతి మార్చి 29: ఆసాం కాంగ్రెసు వాదులు మార్చి 27 వ తేదీన గోల్‌పారాలో సమావేశమై గాంధీగారి నిర్మాణ కార్యక్రమ విధానమును చర్చించారు. ఈ సభకు శ్రీ గోపినాథ్ బార్డొలాయి గారు అధ్యక్షత వహించారు. ఆసాం రాష్ట్ర కాంగ్రెసుకమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ హేమచంద్ర బారువా, గౌహతి జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు డా॥ భువనేశ్వర్ బారువగారు ఆసాం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు సభకు హాజరైనారు. అనేక కాంగ్రెసువాదులపై ఆంక్షలు ఉత్తరువులు ఉండబట్టి పలువురు హాజరు కాలేక పోయారు.

శ్రీ బార్డొలాయి గారు మాట్లాడుతూ మానవజాతి అభ్యుదయానికి మహాత్ముని సత్యాహింసా విధానాల మంథయే శరణ్యమని మానవకోటి గ్రహించ గల్గినదనీ భారతీయులు గాంధీగారి కార్యక్రమంలో సంపూర్ణ విశ్వాసముంచి అనుసరిస్తే స్వాతంత్ర్యం తప్పక లభించునని అన్నారు.

కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమం కొనసాగించటానికి జిల్లా కమిటీలు స్థాపించుటకు నిశ్చయించబడెను. శ్రీ గోపినాథ్ బార్డొలాయి, డా॥ హెచ్. కే. దాస్, శ్రీమతి పుష్పలతా దాస్, శ్రీ చిమలప్రసాద్ చాలిహా, శ్రీ కృష్ణశర్మ గుం. యల్. ఏ, శ్రీ జి. కుమార్ దాస్, గుం. యల్. ఏ. శ్రీ మొహేంద్రచౌదరీ, (కార్యదర్శి) గల ఒక కేంద్ర సంఘం స్థాపింపబడెను. (యు. ప్రె.)

బొంబైలో మహాత్మునితో సమాలోచనలు

బొంబాయి, ఏప్రిలు 1: బొంబాయిలో గాంధిమహాత్ముడు నేడు కస్తూరిబా స్మారకనిధి ధర్మకర్తల మీటింగుకు హాజరై ఆపనిలో నిమగ్నుడై యున్నాడు. సాయంకాలం అంతా ఆపనిలోనే ఉన్నాడు. ఈ నిధిని వినియోగించుటకు కార్యనిర్వాహకవర్గం సూచించిన కొన్ని కార్యక్రమ విధానములను మహాత్ముడు పరిశీలించాడు.

సాయంకాల ప్రార్థనలకు జనులు చాలామంది వచ్చారు. బిర్లాభవనంలో అనేకమంది జనానికి చోటులేనందున ఆ జనానికి దర్శనమిచ్చుటకై మహాత్ముడు ప్రార్థనానంతరం, కిటికీవద్దకు వచ్చాడు.

నేడు బరోజినీ నాయుడుగారు, ప్రఫుల్ల ఘోషుగారు, కే. యన్. కౌయిజాగారు, సర్ రస్తుంజుసానీగారు, డా॥ జకీరు హుస్సేనుగారు వచ్చిమహాత్మునితో మాట్లాడిరి.

సులభమైన పద్ధతిలో పిల్లలకు విద్య నేర్పుటకు వీలైన మాంటిసోరీ విద్యాపథానమును కనిపెట్టిన మాంటిసోరీపతియొక్క బావమరిడు మారియో మాంటిసోరీగారు బిర్లా భవన ఆవరణలో ఏర్పాటు చేసిన బోధనాసాధన ప్రదర్శనమును మహాత్ముడు శ్రద్ధగా పరిశీలించినూచెను. ఆ విద్యావిధానముయొక్క అంతరార్థములను మాంటిసోరీగారు మహాత్ముడకు వివరపరచిరి.

కాంగ్రెసు యాజమాన్యాన కొత్త భారతకార్మిక సంఘం

బొంబాయి, ఏప్రిల్ 1: కాంగ్రెసు సిద్ధాంతములు ఆదర్శములు అనుసరించగల ఒక అఖిలభారత కార్మికసంస్థ హిందూస్థాన్ మజ్దూర్ సేవాసంఘం పేర కొత్తగా స్థాపింపబడ్డది. ఈ సంస్థయొక్క కార్యవర్గసభ్యులు ఏప్రిలు 5 వ తేదీన సంఘ నియమావళిని నిర్ణయించటానికి బిర్లా భవనంలో సమావేశం కానున్నారు. అహ్మదాబాదు టెక్స్‌టైలు కార్మిక సంఘంయొక్క నియమావళి అనుసరించి శ్రీ గుల్జారీలాలు నందాగారు యీ సంఘ అంగనిర్మాణ నియమాలను తయారుచేసియున్నారు.

సర్దార్ వల్లభాయి పటేలుగారు యీ సంఘానికి అధ్యక్షులుగా సుబాబూ రాజేంద్రప్రసాదు, ఆచార్య కృపాలని, డా॥ పి. సి. ఘోష్, శ్రీ శంకరరావు దేవు, శ్రీ జైరామదాస్ దౌలత్‌రామ్ శ్రీ గుల్జారీలాలు నందా (కార్యదర్శులు) వంటి ప్రముఖ కాంగ్రెసు నాయకులు వర్కింగుకమిటీ సభ్యులుగను ఉందురు. రాష్ట్రీయజిల్లా స్థానికసంఘాలకు మాడల్ నియమావళికూడా ఆయా స్థానికపరిస్థితులనుసరించి తయారుచేయబడియున్నది.

ఈ సంఘము త్రేడు యూనియనుగ స్థాపించే విషయంలో సహాయ్యపడవలేగాక వర్కర్ల యూనియనులను యజమానులు అంగీకరించేలాగున చూడవలసి కార్మికులకు ఆయా జీవనోపాధులలో శిక్షణ నొసగడము వర్కర్ల స్థితిగతులను అభివృద్ధికి వలయుశాసనములను అమలులో వచ్చేట్టు చూడడము యీ సంఘం ముఖ్యమైన పనులు. (అ. ప్రె.)

ఏప్రిల్ 10 తేదీన బర్లిన్ ప్రవేశం?

లండన్ భారతీయుల అంచనా

(గ్లోబ్ ఏజెన్సీ)

లండను, ఏప్రిల్ 1: లండనులోని భారతరాజకీయ సంస్థ ఒకటి ఇటీవల యుద్ధరంగపు వ్యూహములను బహు శ్రద్ధగా పరిశీలించిన మీదట మాంట్‌గోమెరీ సేనలు ఏప్రిల్ 10 తేదీన బర్లిను నగరంలో ప్రవేశిస్తవని అభిప్రాయపడుచున్నారు.

బర్లినులో మిత్రసేనలు ప్రవేశించిన తర్వాత స్టాలిను, చర్చిల్, రూజ్వెల్టులు ముగ్గురూ సమావేశమై తారనీ భారత సమస్య ప్రసక్తి ఏప్రిల్ 21 తేదీన పత్రికా ముఖంగా వస్తుందనికూడా వీరి అభిప్రాయం. బర్లినులోని నాజీలు హాట్టలులో ఏప్రిల్ 21 తేదీ నాటికి ప్రపంచ పత్రికా ప్రతినిధుల సమావేశం జరగవచ్చునని "రాడికల్ డెమోక్రాట్" సంఘం వారి అంచనా.

జర్మనీకి ఇంకా 2 కోట్ల సైన్యం వున్నదా?

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

స్టాక్‌హోం, ఏప్రిల్ 1: కార్మికనాయకుడు రాబర్టులే "డెర్ అంగ్రిఫ్" అనే స్వీడిషు పత్రికలో ఇలావ్రాశాడు:

"యుద్ధంలో పాల్గొనే సామర్థ్యంగల సైనికులు ఇప్పటికీ జర్మనీకి రెండుకోట్లమంది వున్నట్లు తెలుస్తున్నది. చిన్నచిన్న పాంజెర్ దళాలుకూడా లేకపోలేదు."

"విజయమో వీరస్వర్గమో"

ఇక జర్మన్ ప్రజలలక్ష్యం ఇదేనని నాజీఅధికారి ఉద్బోధ!

లండను, ఏప్రిల్ 1: నాజీ పార్టీ కార్యాలయ ప్రధానాధికారి జర్మన్ రేడియో ద్వారా ప్రజలకు ఈవిధంగా హెచ్చరిక చేశాడు: "ప్రత్యక్షంగా హిట్లర్ అనుమతి వుంటేనేగాని, ఈ నాటినుంచి ఏ జర్మన్ పౌరుడూ తన స్థానంనుంచి కారు తన గృహంనుంచి యెక్కడికీ ఖాళీ చేసి వెళ్లడానికి వీల్లేదు. 1918 లో జర్మనీ పతనమైనప్పటినుంచీ సేవనల్ సోషలిస్టులు, జర్మనులు జర్మన్ ప్రజల జీవితహక్కుకోసం పోరాడుతూ వచ్చారు. ఇప్పుడు మనకు ఘోర పరీక్షా సమయం ఆసన్నమైంది. మనం కొత్త దాస్యంలో పడిపోయే ప్రమాదం సంభవించింది. ప్రమాదం ఏర్పడకుండా చూసుకోడానికి మనం అపారమైనకృషి చేయడం అవసరం. ఈక్షణంనుంచీ మనం శత్రువును వజ్రసంకల్పంతో ప్రతిఘటించాలి. ఇంగుకు భిన్నంగా ప్రవర్తించేవారు నీచులనిపించుకుంటారు. విజయమో వీరస్వర్గమో అనే లక్ష్యంతో పోరాడాలి. జర్మనీ చిరకాలం వర్ధిల్లుగాక! అడాల్ఫ్ హిట్లర్ చిరంజీవి అగుగాక!"

స్వతంత్ర జర్మనీ స్థాపనోద్యమం

జర్మనీ ఎవరికీ పాదాక్రాంతం కాదట!

లండన్, ఏప్రిలు 1: పశ్చిమ దిశన మిత్ర ఆక్రమిత భూభాగంలో స్వతంత్ర జర్మనీ స్థాపనోద్యమం ప్రారంభమైందని జర్మన్ వార్తాసంస్థ ప్రకటన తెలియజేస్తున్నది. ఈ స్వాతంత్ర్యోద్యమ వార్తలు ఆక్రమిత జర్మనీలోని ప్రజలకుకూడా వినవస్తున్నవనీ, మిత్రబలాల పురోగమనాన్ని అతిపట్టుదలతో, వజ్రసంకల్పంతో ప్రతిఘటించడం అవసరమని జర్మనీ స్వాతంత్ర్యప్రియులు ఉద్బోధిస్తున్నారనీ, జర్మనీ అన్యరాజ్యాలకు పాదాక్రాంతం కాదని మిత్రసేనలకు నిరూపించాలని కోరుతున్నారనీ కూడా ఇదే ప్రకటన తెలియజేస్తున్నది.

జపానులో సైనికాధికార్ల మార్పులు

న్యూయార్క్, ఏప్రిలు 1: జపానులోని సైనికాధికారులమార్పులు చాలా తీవ్రంగా జరుగునని డొమీ ఏజన్సీ వార్త ప్రకటింపబడెను. 71 సైనిక మండలములలోని అధికారులు మార్చివేయబడుదురు. కొరియాలోను జపానులోను సైన్యంలో జవాన్ని చేర్చుకునే సైన్యసమీకరణ శాఖలో కూడా చాలామార్పులు జరుగునని ప్రకటింపబడెను.

సవరణ

31-3-45 ఆంధ్రపత్రికలో కర్నూలు మునిసిపల్ సభనివయమై ప్రకటింపబడిన వార్తలలో ఎలెక్ట్రిక్ కంకాలు యెందుకు తిరగలేదని అధ్యక్షుడు అడిగిన దానికి త్వరలో జాగుచేయిస్తానని బదులుచెప్పింది ఎలెక్ట్రిక్ ఇంజనీయరుగారు గాని, ఇంజనీరు కోదండరామిరెడ్డిగారు కాదు గమనించగోరుచున్నాము.

"జై సూర్యనారాయణ!"
ఇదే
కర్ణుని
నోటినుంచి వచ్చినమాట
ఇపుడు క్రిక్కిరిసిన ప్రేక్షకులకు
వెల్లింగ్టన్ (మద్రాసు)
థియేటరులో జయప్రదముగా
ప్రదర్శింపబడుచున్నది.

కావలెను

నరసాపురం సహకార భూమితనఖా బ్యాంకు జేతన కార్యదర్శిగా పనిచేయుటకు యీ దిగువ అర్హతలుగల అభ్యర్థులు కావలెను. స్కేలు రు 50-2½-60. ఒకసంవత్సరాంతమందు ఉద్యోగము ఖాయమైనర్పబడును.

అర్హతలు

1. బి ఎ., లేక బి.కామ్., లేక బి.యస్.సి.
2. కో-ఆపరేటివు ట్రెయినింగు.
3. బుక్కీపింగు, బ్యాంకింగు, కో-ఆపరేషను, ఆడిటింగుపరీక్షలు ప్యాసైవుండవలెను.

బికామ్ ప్యాసైనవారైన కో-ఆపరేటివు ట్రెయినింగు అవసరము లేదు.

అభ్యర్థులకు బ్యాంకులో ప్రవేశించునాటికి 30 సం॥ కన్న వయస్సు మించి వుండరాదు.

దరఖాస్తులు 20-4-1945 తేదీలోగా యీదిగువ అడ్రస్సుకు పంపవలెను.

శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు,
ప్రెసిడెంటు,
నరసాపురం సహకార భూమితనఖా బ్యాంకు,
కవిటం P.O. (Via) పాలకొల్లు.

అమ్మకము

విమాన తునకల తుక్కు అమ్మకము

విమాన తునకల తుక్కు కొనుటకు ఆసక్తులు కావలెను. తుక్కు వున్నచోట డెలివరీ తీసుకొనుటకు కంట్రోలు రేటుటన్ను 1 కి రు 660/- లు సదరు తుక్కు దిగువస్థలములలో దొరకును.

1. కోలార్, 2. యెల్లహంకార్, 3. మద్రాసు, 4. తిరుచునాపల్లి.

కొనదలచినవారు, కావలసిన మొత్తము తెలియపరచుచు, మద్రాసు, మౌంట్‌రోడు, 6 ఎ, జనరల్ పాటర్సన్‌రోడునందలి, సప్లయిల కంట్రోలరు (డిస్పోజల్సు) గారికి వ్రాసికొనుడు.

M. P. PAI., I. C. S.
Controller of Supplies (Disposals),
South India Circle, Madras.



ఈ ఇద్దరు బిడ్డలకును దాని శ్రేష్ఠమైన గుణము తెలియును

ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్ బిడ్డలను రక్షించుచున్నది

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

"పాములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమబిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW109-117 TEL W: WOODWARD LTD. LONDON, ENGLAND.

తక్కువ ప్రీమియములు అధిక లాభములు



ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు కలవు

అతి తక్కువ వ్యయములు కలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల విశ్వాహణానుభవమున్న బీమా కంపెనీ	అమలులోనున్న వ్యాపారము రు. 2,50,00,000 ఆస్తులు రు. 55,00,000

విద్య, వివాహము మొదలగు మా ప్రత్యేక స్కీములను గురించి వివరములను వ్రాయుడు.

ఆస్పెక్టర్లకు, ఇన్‌స్పెక్టర్లకు ఉద్యోగ లభకాశములు గలవు. వివరములకు రాయండి.

బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
తంబుచెట్టి వీధి, మదరాసు.

దొంగనిల్వల, దొంగలాభాల నిరోధమునకు 1943 లో చెయ్యబడిన చట్టములోని ప్రధాన అంశాలు

స్పష్టంగా కంట్రోలుకిందలేని సరుకులను దొంగలాభాలకు అమ్మకుండా, వాటిని కొంతకాలంగా నిల్వచెయ్యకుండా అడ్డుపెట్టే నిమిత్తము ఈ చట్టము అమలు జరపవలసివచ్చింది. ఈ చట్టమును అమలుజరిపే ఉద్యోగి—కంట్రోలర్ జనరల్, సివిల్ సప్లయిస్, బొంబాయి. ఇందునిమిత్తము ఆయనకు ఇండియా ప్రభుత్వపు ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖవారు విశేషంగా అధికారాలు యిచ్చారు.

వస్తువులను కొనుక్కొనేవారయిన మీయొక్క కాపురంకు ముఖ్యంగా ఉద్దేశింపబడిన ఈ చట్టముయొక్క వివరాలను పూర్తిగా తెలుసుకొనుడు.

వర్తకుడు

1 దిగుమతిఅయిన సరుకు దరకుగాని, ఉత్పత్తికోసం గాని ఉపయోగపెట్టిన దబ్బునకు కొంత కమీషను చేయుచూ యుద్ధానికిపూర్వం వ్యాపారంలో ఎంతకమీషను చేర్చేవారో అంతకంటె ఎక్కువ చేర్చుటకు వల్లకాదు. కాని, కొన్ని సందర్భాలలోమాత్రం సివిల్ సప్లయిల కంట్రోలరు అనుమతితో నూటికి 20 పైన చేర్చవచ్చుంటుంది.

2 పది రూపాయలకుపైన ఎంత అమ్మినప్పటికి రసీదు యివ్వాలి.

3 అడిగినప్పుడు అంతకు తక్కువ అమ్మకములైనా సరే రసీదు యివ్వాలి.

4 సరుకును కొంత పరిమితికంటె ఎక్కువ నిలువ వుంచరాదు.

5 సాధారణంగా సరుకు అమ్మను ఆనకూడదు.

కొనేవారికికూడా బాధ్యతలున్నాయి

సరుకు కొనేవారు 7 వ సెక్షనులో తెల్పబడిన సరుకును తనకు తన కుటుంబానికి మూడునెలలకు సరిపోయేకంటె ఎక్కువ నిలువచెయ్యరాదు అల్లాగచేయడం నేరము. శిక్షపడుతుంది.

ఈ పై విషయాలను జాగ్రత్తగా చదివండి. మీరుకొనే వస్తువులకు మితిమీరిన ధరలు యివ్వవద్దు. కొత్తకంట్రోలు నిర్ణయాలకొరకు ఎదురుచూడండికూడా. అధికధరతో, కొత్తతరగతుల వస్తువులపై కంట్రోలు పెట్టడానికి ప్రభుత్వం పరిశీలిస్తూ వుంటుంది.

తను దగాపడినట్లు తోచిన కొనుగుడిదారు, లేదా కంట్రోలు పుస్తరువును వర్తకుడు అతిక్రమించినట్లు అనుమానించినవారు స్థానిక అధికారులకో, ఈ కార్యాలయానికో ఫిర్యాదుచెయ్యాలి. చట్టం ప్రకారం దోషులను వెన్వెంటనే విచారణచేస్తారు. వారికి జరిమానాయో, 5 సంవత్సరములవరకు జైలుశిక్షనో, నిల్వసరుకును వశపరుచుకొనడమో, లేదా ఈ మూడుశిక్షలనో విధిస్తారు.

షరా: కొన్ని నేరాలలో దోషం చెయ్యలేదని బుజువుచేసుకొనే భారం దోషంఆరోపణ అయిన వానిపై వుంటుంది. ప్రాసిక్యూషనువారు కాక, తను నిర్దోషినని అతను బుజువు చేసుకోవాలి.

ఆరుమంది పెద్దపాత్ర యజమానులకు శిక్షలు

దేరాదున్, అక్టోబరు 8

దొంగనిల్వల, దొంగలాభాల చట్టమును అతిక్రమించినందుకు దేరాదున్‌లో ప్రసిద్ధ పాత్రయజమానులు ఆరుమందికి సిటీ మేజస్ట్రేటుకోర్టులో శిక్షలు విధించబడ్డాయి. వారికికోడు. ఇంకా పదిమందికి శిక్షలు వెయ్యబడ్డాయి. వీరు 35 రూపాయలు మొదలు 1000 రూపాయలవరకు జరిమానాలు చెల్లించుకోవాలి.

దొంగనిల్వలుచేసినందుకు, దొంగలాభాలు పొందినందుకు రోజురోజుకు ఎక్కువమందికి శిక్షలు పడుతున్నాయి. గవర్నమెంటు ఇన్‌స్పెక్టర్లు కొత్తకొత్త తావులలో తనిఖీలు చేస్తున్నారు.

యదార్థములు తెలుసుకోండి
మీహక్కులను కోరండి

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

HOARDING & PROFITEERING
HIPPO
PREVENTION ORDINANCE

AAA 1324 IG.